# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manantionalistvoice.com epaper.manantionalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 202 | 28 మంగళవారం, జూలై 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


# కేంద్రం హామీలు బుట్టదాఖలు

కేసుల ఎత్తివేతపై కదలిక లేని ఉత్తర్వులు

ఇలాగే వ్యవహరిస్తే మళ్లీ ఆందోళనలు

న్యాయసాయం కోసం సాక్షి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం

కాక్రోచ్ జనతాపార్టీ నేతల వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై27నేషనలిస్ట్ వాయిస్**

నిరసనకారులపై పోలీసు చర్యలు కొనసాగుతున్నాయని, కేసుల ఉపసంహరణనపై కేంద్రం తమకు ఇచ్చిన మాటను ఉల్లంఘిస్తోందని 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆరోపించింది. మళ్లీ దేశవ్యాప్త నిరసనలు ప్రారంభిస్తామని హెచ్చరించింది. కేంద్ర విద్యశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత సీజేపీ తన నిరసనను విరమించింది. కేంద్రంతో చర్చల సమయంలో విద్యార్థులపై కేసులు ఎత్తివేతపై కేంద్రం అంగీకరించిందని సీజేపీ చెబుతోంది. కేసులు విత్ డ్రా చేయకుపోతే నేటి నుంచి మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదుపులోకి తీసుకున్న విద్యార్థులను విడుదల చేయాలని మరియు వాలంటీర్లపై నిఘా, వేధింపులను ఆపాలని సీజేపీ డిమాండ్ చేసింది. నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోదని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయసహాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది. తమకు ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవట్లేదని ఆరోపించారు. పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమోదైన కేసులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు.

వివరాలు 2లో



# ఆగస్ట్‌లో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు



కసరత్తు చేస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్,జూలై27నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలను ఆగస్టులో నిర్వహించే అవకాశం ఉన్నది. మార్చిలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఇప్పటి వరకు సమావేశాలు జరుగలేదు. సాధారణంగా సమావేశానికి, సమావేశానికి మధ్య ఆరు నెలలు మించవద్దు. ఈ లెక్కన సెప్టెంబర్‌లోపు శాసనసభ సమావేశాలు జరుగాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆగస్టులో కనీసం వారం రోజులపాటు శాసనసభ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 17 నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

వివరాలు 2లో

# హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

- పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం
- ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు
- లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ
- కోర్టులంటే గౌరవం ఉందంటూ క్షమాపణలు కోరిన రంగనాథ్

**హైదరాబాద్,జూలై27నేషనలిస్ట్ వాయిస్**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది. మల్కాజి గిరి పరిధిలోని లోతు కుంట భూములకు సంబం ధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘిం చిందంటూ శాంతా





శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది.

వివరాలు 2లో



## విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందే

ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ డిమాండ్

**న్యూఢిల్లీ,జులై 27నేషనలిస్ట్ వాయిస్**

దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబి స్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇందుకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

వివరాలు 2లో



## పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు

గందరగోళం మధ్యే సభ ముందుకు పేపర్ లీకేజ్ నవరణ బిల్లు

బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్

విపక్ష సభ్యుల ఆందోళనతో సభను వాయిదా వేసిన స్పీకర్ ఓంబిర్లా

**న్యూఢిల్లీ,జూలై27నేషనలిస్ట్ వాయిస్**

పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

వివరాలు 2లో

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం





విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలసత్వం

యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖ అప్పగించాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్

**హైదరాబాద్,జులై 27నేషనలిస్ట్ వాయిస్**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థి, యువత జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. మరోవైపు యువత ఎన్నికల్లో పోటీ చేసేలా వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కొత్త డ్రామా షురూ చేశారని విమర్శించారు.

వివరాలు 2లో

## ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం

విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి



02

## సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

- కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

**న్యూఢిల్లీ,జూలై27నేషనలిస్ట్ వాయిస్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

వివరాలు 2లో





## శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

- ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ్ ఇచ్చిన భరోసా

- చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత అభిప్రాయం

## విజయ్ ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ

ప్రభుత్వ ఉద్యోగాలు అంగడి సరుకు కాదు

కరూరు బాధితులకు ఉద్యోగాల కల్పపై ఆక్షేపణ

**చెన్నై,జూలై27నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు సిఎం విజయ్ ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కరూర్ తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఇచ్చిన ఉద్యోగాలు చెల్లవని ఉన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రభుత్వం వ్యవహరించాలని సూచించింది. ప్రభుత్వ చర్యలపై నియంత్రణ లేకపోతే.. అరాచకం, అశాంతి రాజ్య మేలుతాయని పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఉచితంగా పంచిపెట్టేది కాదు. దాన్ని కష్టపడి సాధించాలి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించింది. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన టీవీకే ర్యాలీలో చోటుచేసుకున్న తొక్కిస లాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మరోసారి కరూర్ వెళ్లి అర్హతలున్న 32 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో తాత్కాలిక నియామక పత్రాలను అందజేశారు.





## బీహార్ బంద్‌లో ఎకె 47తో కాల్పులు

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోలు

**పాట్నా,జులై 27నేషనలిస్ట్ వాయిస్**

రెండు రోజుల క్రితం 'బిహార్ బంద్' సందర్భంగా శివాన్ జిల్లాలో చోటుచేసుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపై ఒక పోలీసు సిబ్బంది'ఎకే-47'రైఫిల్‌తో కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అయింది. ఈ ఘటనపై స్పందించిన ఉన్నతాధికారులు సదరు కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. ఈనెల 25న బిహార్‌లో విద్యార్థి సంఘాలు చేపట్టిన ఈ బంద్ సందర్భంగా పలు జిల్లాల్లో నిరసనకారులకు, పోలీసులకు మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, వారిని పాట్నాలోని జయప్రభ మేదాంత ఆసుపత్రికి తరలించారు.

వివరాలు 2లో

మొదటిపేజీ తరువాయి

## హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది.

మొదటిపేజీ తరువాయి

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

ఈ క్రమంలో విద్యాశాఖ వైఫల్యాన్ని అంగీకరిస్తూ యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖ, హోంశాఖ, న్యాయశాఖ తదతర శాఖలను సిఎం సమర్థంగా నిర్వహించలేకపోతున్నారని ఆయన మీడియా సమావేశంలో మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఖర్గేను తీసేసి యువనేతను ఎన్నుకోవచ్చు కదా..? అని ప్రశ్నించారు. భాజపా జాతీయ అధ్యక్షుడిగా యువ నాయకుడు నితిన్ నబీన్‌ను చేశామని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని డైవర్ట్ చేయడానికే.. 21 ఏళ్లకు పోటీ అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు. యువతకు నిరుద్యోగ భృతి, స్కూటీ, రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడికి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి... విద్యా శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి నిజాయితీ చాటుకున్నారని, తెలంగాణలో రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించకుండా తాత్సారం చేస్తున్న రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. విద్యార్థులు, యువత జీవితాలతో చెలగాటమాడు తున్న రేవంత్ రెడ్డి సర్కార్ క్యాండిల్ ర్యాలీలు చేయడం సిగ్గుచేటని, భవిష్యత్తులో అదే క్యాండిల్‌తో విద్యార్థులు, యువత వారిని తగలబెడతారన్నారు. ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో విదేశీ హస్తం ఉందని ఆరోపించారు. యువత, కాంగ్రెస్ నిరసనలతో కేంద్రం దిగి వచ్చిందనే మాటలు అవాస్తమన్నారు. యువతకు 21 ఏళ్లకే ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలన్న రేవంత్ వ్యాఖ్యలను రాంచందర్‌రావు ఖండించారు. ఎన్నికల వయోపరిమితిపై నిర్ణయం తీసుకునే అధికారం సీఎంకు లేదని, ఈ అంశం కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందన్నారు. యువతను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు.

## బీహార్ బంద్‌లో ఎకె 47తో కాల్పులు

మొదటిపేజీ తరువాయి

గాయపడిన వారిలో 15 ఏళ్ల మహమ్మద్ ఆరిఫ్ అనే యువకుడు కూడా ఉన్నాడు. బంద్ కారణంగా దుకాణం మూసివేసి ఇంటికి తిరిగి వెళ్తుండగా మెడకు బు÷-లలెట్ తగిలిందని కుటుంబసభ్యులు తెలిపారు. వైద్యులు శస్త్రచికిత్స చేసి బుల్లెట్‌ను తొలగించారని, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కాల్పుల ఘటనపై ప్రతిపక్ష నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ డిమాండ్ చేస్తూ... కాల్పుల ఘటనకు సంబంధించిన వీడియోను నెట్‌లో షేర్ చేశాడు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ ఘటనపై స్పందిస్తూ.. ఢిల్లీలో నిరసన తెలిపే విద్యార్థులపై తుపాకులు, బిహార్‌లో ఏకే-47లు ప్రయోగిస్తున్నారంటూ బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

**న్యూఢిల్లీ,జులై 27నేషనలిస్ట్ వాయిస్**

నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మొదటిపేజీ తరువాయి

## ఆగస్టులో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

లేక పోతే ఆగస్టు 24 నుంచి జరగవచ్చని అంటున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆదివారం కొన్ని జాతీయ మీడియా చానళ్లతో మాట్లాడుతూ.. ఆగస్టులో శాసనసభ సమావేశాలు పెడ్తామని, ఈ సమావేశాల్లో.. ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీచేసే వారి కనీస వయోపరిమితిని 25 ఏండ్ల నుంచి 21 సంవత్సరాలకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం పంపిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో మరికొన్ని తీర్మానాలు, బిల్లులు పెట్టే అవకాశం ఉన్నది. శాసనసభ, శాసనమండలిలో ఆధునీకరించిన భవన సముదాయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టులో ప్రారంభించనున్నారు. ఇటీవల శాసనసభకు వచ్చిన రేవంత్‌రెడ్డి.. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సెంట్రల్ హాల్ సహా మంత్రుల చాంబర్ల పునర్నిర్మాణ పనులను ఆగస్టు 10లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.

మొదటిపేజీ తరువాయి

## విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందే

బిహార్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఏకే-47తో కాల్పులు జరిపారని, వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారనే వార్తలు వస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయబోమని, వారిని విడుదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. హామీకి విరుద్ధంగా వారిపై క్రూరమైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌లు ప్రయోగించారని, బిహార్‌లో ఏకే-47తో కాల్పులు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఢిల్లీ.. రాష్ట్రం ఏదైనా విద్యార్థుల గొంతు నొక్కివేయాలనే ధోరణిలే కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం నిజాయతీ లేనిదని తాను గతంలోనే చెప్పానని, నిజమైన సంస్కరణలు తీసుకురావడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదని రాహుల్ విమర్శించారు.

# ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు

మొదటిపేజీ తరువాయి

**ఖమ్మం,జూలై27నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేశామని, మహిళలకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కాదని.. అలా మాట్లాడేవారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడంతోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది.

మొదటిపేజీ తరువాయి

## సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్‌ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాక్‌ను కూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక్‌ను వేలంలో ఉంచామని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కెసిఆర్ పరామర్శ

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు ఎర్రవెల్లిలోని నివాసం నుండి బయలుదేరి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేసీఆర్ యశోద ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ కోనేరు పూర్ణ అన్న కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ రాణి దంపతులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27.**

లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీలో ప్రతి ఒక్కరూ పేరుపేరునా జన్మదిన శుభాకాంక్షలు అని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు మరియు కార్పొరేటర్ రవి రాంబాబు మరియు గుంటి శ్రీకాంత్ జె.వి.ఎస్ సురేష్, వాసు మహబూబ్ తదితరులు పాల్గొన్నారు



## ఖానాపూర్ అసెంబ్లీ ప్రజల సమస్యలపై ఫారెస్ట్ చీఫ్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే భోజ్జు పటేల్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 27 జూలై (నేషనలిస్ట్ వాయిస్ )**



ఖానాపూర్ అసెంబ్లీనియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ సోమవారం హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అటవీ శాఖ అధికారుల వేధింపులు, అనవసర ఆంక్షలను అరికట్టి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. టైగర్ రిజర్వ్ పరిధిలోని మండలాల్లో ఎకో సెన్సిటివ్ జోన్ ( ఈ ఎస్ జెడ్ ) అంశంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేస్తూ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రోడ్ల అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగేందుకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.అలాగే, రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ల నిర్వహణకు అటవీ శాఖ నుంచి అనవసర అడ్డంకులు కల్పించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ దృష్టికితీసుకెళ్లారు.ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల హక్కులు, అభివృద్ధి కార్యక్రమాల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కోరారు.

## కొత్తపేట రైతు వేదికలో వైభవంగా విత్తన మేళా ప్రారంభం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జులై 27.**

బయ్యారం మండలం కొత్తపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళాను వ్యవసాయ అధికారి కే.రాజు సోమవారం ప్రారంభించారు.విత్తనాల విక్రయం నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనుందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం,కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించేందుకు పెసర,కంది, మినుము వంటి ఐడి పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్,నాగరాజు,అఖిల్ పాల్గొని రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలు రైతులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏఓ రాజు మాట్లాడుతు మార్కెట్‌లో నకిలీ విత్తనాల బారిన పడకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన కేంద్రాల నుంచే విత్తనాలు సేకరించాలని, కొనుగోలు రసీదులను భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు.ఎల్నినో కారణంగా వర్షాభావ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున తక్కువ కాల పరిమితి తో చేతికొచ్చే,ప్రభుత్వం బోనస్ ఇచ్చే 7 రకాల వరి విత్తనాలు మాత్రమే రైతులు పండించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు,విత్తన డీలర్లు పాల్గొన్నారు.




మొదటిపేజీ తరువాయి

## కేంద్రం హామీలు బుట్టదాఖలు

కానీ, ఇంతవరకూ విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ కేసుల గురించి న్యాయవాదులను సంప్రదిస్తున్నామని సౌరవ్ పేర్కొన్నారు. తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కేంద్రానికి మరోసారి గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. రేపటిలోగా దేశవ్యాప్తంగా ఆందోళన కారులపై నమోదైన అన్ని కేసులు ఉపసంహరించు కోవాలని.. నిర్బంధంలో ఉన్న నిరసనకారులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# విలేఖరుల పేరా కొనసాగున్న డమ్మీల నకిలీ రిపోర్టులపై చర్యలు కోరుతు

**రాయికల్ 25,జూలై (మన నేషనలిస్ట్)**

రాయికల్ మండల వ్యాప్తంగా విలేఖరులం అని చెప్పుకుంటు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నకిలీ పాత్రికేయులపై తగు చర్యలు కోరుతు ప్రెస్ క్లబ్ ఠిజాక్ రిఆధ్వర్యంలో ఎ ఎస్ ఐ కి పిర్యాదు చెయ్యడం జరిగింది ఇట్టి అధ్యక్షులు,చింతకుంట సాయి కుమార్ ,ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య ,కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ లు మాట్లాడుతు ఇటీవల కొందరు వ్యక్తులు ఎలాంటి జర్నలిస్ట్ యూనియన్ ల సభ్యత్వం మరియు,మా ప్రెస్ క్లబ్ ఠిజె ,ఎ ,సి రి లో సభ్యత్వం లేకుండా వాహనాలకు ప్రెస్ స్టికర్ లు వేసుకుని కనీస విద్యార్హత ,అవగాహన లేకుండా విలేఖరులం అని చెప్పుకుంటూ చలామణి అవుతూ ప్రజలకు తప్పుదోవ పట్టించి పలు గ్రామాలలో అసాంఘిక చర్యలకు దిగుతు ఇష్టా రాజ్యంగా అనేక వాహనాలు ఆపుతూ ప్రెస్ పేరా బెదిరింపులకు దిగడమే కాకుండా పబ్లిక్ న్యూసెన్స్ చేస్తున్నారని ,సివిల్ తగాదాలలో కలగ చేసుకుంటున్నారని మరియు అధికారులను పలుమార్లు బెదిరించడమే కాకుండా అక్రమ వసూళ్లకు దిగుతూ చిల్లర వ్యవహారాలలో కలగచేసుకుంటూ వాస్తవికంగా పాత్రికేయులం అయిన పాత్రికేయ విలువలను నాశనం చేస్తు మా మనుగడకు ప్రమాదంగా మారుతున్నారని . ,దాంతో పాటు ఇతర ప్రాంతాలనుండి వచ్చి వారు ఇదే రీతిన విలేఖరులుగా వ్యవహరిస్తున్నారని మా అస్తిత్వానికి ఇబ్బందిగా మారిన నకిలీ జర్నలిస్టులను గుర్తించి తగు చర్యలు విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు నాగమల్ల శ్రీకర్,ఎండి ముజఫర్ మాజీ అధ్యక్షులు వాసరి రవి గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్ ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్ ,యాచమనేని కిరణ్ రావు వాసం లింబాద్రి ,గంగాధర సురేష్ , ఇమ్మడి విజయ్ కుమార్ ఎద్దండి జితెందర్, అనుపురం లింబాద్రి గౌడ్ ,గన్నవరం గంగాధర్ ,కోమటి రెడ్డి కిష్టారెడ్డి ,చెలిమెల మల్లేశం ,ఇర్ఫాన్ ,తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు అందుకున్న ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా సెక్రటరీ బోట్ల రాజేశ్వర్

**నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం జులై 27**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రినె 202/2010 జిల్లా సెక్రటరీ బోట్ల రాజేశ్వర్ ఉద్యోగుల, సమస్య లు సేవ కార్యక్రమాలు చేసినందుకు గాను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు హైదరాబాద్ లోని వేస్ట్రాన్ ఇండియా బహుజన రైటర్స్ 19 వ నేషనల్ కార్పరెన్స్ 26/07/2026 న బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.



# సుజాతనగర్ మండల సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి

### ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పిస్తున్నాం

### కొత్తగూడెం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

### పార్టీలకతీతంగా పెదవర్గాలకు సంక్షేమ ఫలాలు

### కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

### రూ.1.95కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27.**



సుజాతనగర్ కార్పొరేషన్ పరిధిలోని గ్రామాల రూపురేఖలు మార్చేలా సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. సుజాతనగర్ మండల పరిధిలోని కార్పొరేషన్ డివిజన్‌లో రూ. 1.95 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సుజాతనగర్ కార్పొరేషన్ ప్రాంతంగా మారిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ప్రతీ గ్రామంలో తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సుజాతనగర్ నుండి శివాలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు అందుబాటులోకి తెచ్చామన్నారు. సుజాతనగర్‌లో మున్సిపల్ సబ్ డివిజన్ కార్యాలయ ఏర్పాటుతో పాటు, సింగభూపాలెం చెరువుకట్ట అభివృద్ధి కోసం రూ. 5.5 కోట్లు మంజూరు కానున్నట్లు వెల్లడించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ (న్యాక్) కేంద్రం మంజూరైందని,అదేవిధంగానియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రగతికి అవసరమైన నిధుల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనులు వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సొసైటీ అధ్యక్షులు మండే హనుమంతరావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, మున్సిపల్ కమిషనర్ సుజాత, కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ భారతి, ఏఓ నర్మద, విద్యుత్ శాఖ ఏఈ కిషన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు, మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు తాళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు మండల నాయకులు వీర్ల మల్లేష్, దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 32 ఏళ్ల వయసులో సివిల్స్ కొట్టిన మహిళ...



కేరళకు చెందిన మిన్ను పి.ఎం. జోషి, తండ్రి మరణానంతరం పోలీస్ శాఖలో క్లర్క్‌గా చేరి, కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే, 21 ఏళ్లకే వివాహం చేసుకొని 32 ఏళ్ల వయసులో ఆరో ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయం సాధించి ఐఏఎస్ అధికారిణి అయ్యారు. ఆమె బయో కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ కూడా పూర్తి చేశారు. పట్టుదలతో లక్ష్యాలను సాధించవచ్చని ఆమె కథ నిరూపిస్తోందని తెలిపారు.

# ఏఐలో ఇంజనీర్ ఉద్యోగం...

### రూ.1.06 కోట్ల ప్యాకేజీతో ఉద్యోగం సాధించిన కాకినాడలోని టైలర్ కుమారుడు



కాకినాడ జిల్లా కుతుకుడుమిల్లికి చెందిన మాల్తి అఖిలేశ్ రూ. 1.06 కోట్ల వార్షిక వేతనంతో కెనడా కంపెనీలో ఏఐ ఇంజనీర్ ఉద్యోగం సాధించాడు. ఆదిత్య యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదివిన అతడు, క్యాంపస్ ప్లేస్మెంట్లో ఈ వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అఖిలేశ్ తండ్రి గంగాధర రావు చెవిటి, మూగ. ఆయన టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, తల్లి కుట్టు పనిలో భర్తకు సాయంగా ఉంటుందని ఆ యువకుడు ఈ ఉద్యోగం సాధించడం మాకు గర్వకారణం ఉందని తల్లిదండ్రులు అంటున్నారు.

# శ్రీ రక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో కిడ్నీ లివర్ అవగాహన సదస్సు విజయ వంతం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

సోమవారం ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలం, అన్నవరం గ్రామంలో శ్రీ రక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో కిడ్నీ మరియు లివర్ ఆరోగ్యంపై అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధుల నివారణ, ముందస్తు జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గజ్జెల శ్రీనివాస్ , మనీకాంత్ , శ్రీధర్ , శ్రీకాంత్ , అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం శ్రీ రక్ష హాస్పిటల్. నెహ్రూ నగర్ ఖమ్మం తెలంగాణ




# పెట్రోల్ బంకు వద్ద రూ.18 వేల విలువైన టేకు కలప స్వాధీనం

### సుమారు 9 అడుగుల టేకు దుంగలు పట్టివేత..

### తదుపరి చర్యల కోసం అటవీ శాఖకు అప్పగింపు

**వరంగల్ జిల్లాజులై 27,నేషనలిస్ట్ వాయిస్. ప్రతినిధి**

ఖానాపూర్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో సోమవారం నిర్వహించిన తనిఖీల్లో సుమారు 9 అడుగుల పొడవు గల టేకు కలప దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న టేకు కలప విలువ సుమారు రూ. 18 వేలగా అంచనా వేశారు.తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా లభించిన టేకు కలపను అధికారులు స్వాధీనం చేసుకుని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై అటవీ శాఖ కేసు నమోదు చేసి, కలప మూలం, రవాణా విధానం తదితర అంశాలపై విచారణ చేపట్టింది. ప్రభుత్వ అనుమతులు లేకుండా అటవీ సంపదను రవాణా చేయడం చట్టవిరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. అక్రమ కలప రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతోందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అటవీ సంపద పరిరక్షణలో ప్రజలు సహకరించాలని, అనుమానాస్పదంగా కలప రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.




# బుర్హాన్‌పురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలు

### - కఠిన చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**




ఖమ్మం నగరంలోని బుర్హాన్‌పురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి మద్యం సీసాలను పగుల గొట్టి పాఠశాల ప్రాంగణాన్ని అపరిశుభ్రంగా మార్చడం తీవ్ర ఆందోళన కలిగి స్తోంది. ఉదయం పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు పాఠశాల గదులు, కార్యాలయం, కారిడార్ సమీపంలో గాజు ముక్కలు చెల్లా చెదురుగా ఉండటాన్ని గుర్తిం చారు. ఇలాంటి ఘటనల వల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడు తోంది. పాఠశాల ప్రాంగణంలో రాత్రి వేళ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు, విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. రాత్రిపూట పోలీసు పహారా ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన ప్రదేశాలు. వాటి భద్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత.గౌడవర్తి శ్రీనివాసరావు కార్యదర్శి అర్బన్ డిసిసి ఖమ్మం

# డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాంకు త్రివేణి ఘన నివాళి

### వర్ధంతి సందర్భంగా స్ఫూర్తిదాయక నివాళుల కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

పెద్ద కలలు కనండి... వాటిని నిజం చేసుకునే వరకు నిరంతరం శ్రమించండి" అనే డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం సందేశాన్ని విద్యార్థులకు చేరవేస్తూ, త్రివేణి టాలెంట్ స్కూల్స్, ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో సోమవారం డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు.ఆయన మాట్లాడుతూ, భారత రత్న డా. కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఆయన చూపిన మార్గం ప్రతి విద్యార్థికి ఆదర్శమని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, డా. కలాం జీవితం ప్రతి విద్యార్థికి.స్ఫూర్తిదాయకమని, విజయం సాధించాలంటే పెద్ద లక్ష్యాలు పెట్టుకుని పట్టుదలతో శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా.నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు డా. కలాం జీవిత విశేషాలపై ప్రసంగాలు చేశారు. ఉపాధ్యాయులు ఆయన ఆశయాలు, దేశాభివృద్ధికి చేసిన సేవలను వివరిస్తూ విద్యార్థుల్లో దేశభక్తి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా సందేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్‌చార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం కి వినమ్ర నివాళులర్పించారు.



# ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం - ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ఉద్యమంలో ఆటో కార్మికుల పాత్ర మరువలేనిదని, వారి హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వచ్చే ఆగస్టు 1వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించనున్న ఆటో కార్మిక దినోత్సవం ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆటో కార్మిక దినోత్సవంకు సంబంధించిన వాల్పోస్టర్లను నేడు వారి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వ హయాంలోని సంక్షేమ ఫలాలను, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆటో కార్మికులు క్రియాశీలకంగా వ్యవహరించడమే కాకుండా, ఉద్యమకారులకు ఉచిత ప్రయాణాలు కల్పించి తమ మద్దతు తెలిపారనీ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఆటో కార్మికులను అన్ని విధాలుగా ఆదుకున్నామని గంగుల గుర్తుచేశారు. ప్రమాదవశాత్తు ఆటో కార్మికుడు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమా అందజేయడంతో పాటు, రోడ్ టాక్స్ మాఫీ చేసి వారి కుటుంబాలకు భరోసా కల్పించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల బతుకులు కష్టాల్లో పడ్డాయని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఉచిత బస్సు కు వ్యతిరేకం కాదన్న గంగుల ప్రభుత్వం ఉచిత బస్సు ప్రకటన సమయంలో ఆటో కార్మికులకు నెలకు ఇస్తామన్న ఆర్థిక సహాయం (రూ. 1,000) హామీని ఇప్పటివరకు అమలు చేయలేదని ఎత్తిచూపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఆటో కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎత్తేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇస్తానన్న రూ. 12 వేల సహాయాన్ని అందించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గంగులతో పాటు బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఆటో కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, ఎడ్ల అశోక్, ఐలేందర్ యాదవ్, గందే మహేష్, నాయకులు.. కర్ర సూర్య శేఖర్, నేతి రవి వర్మ, మిడిదొడ్డి నవీన్,జిపి స్వామి , ఆటో కార్మిక సంక్షేమ సంఘం బాధ్యులు.. పలువురు ఆటో డ్రైవర్లు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284



# రఘునాథ పాలెం లో వర్షాతి రేఖం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామం లో వర్షం రావడంతో గ్రామంలో రైతులు యువకులు గ్రామ ప్రజలు అందరూ కళ్ళల్లో ఆనందంతో సంబరంగా ఉన్నారు ఎదురుచూసిన వాన జాడలేని వరుడు లేకపోవడంతో వానదేవుడు కరుణించగానే కళ్ళల్లో ఆనందంతో గ్రామ ప్రజలు మురిసిపోయారు అలాగే రైతన్నలు శాలల్లో బిజీ బిజీగా ఉంటూ ఇప్పుడు ఎప్పుడో పడాల్సిన వాన రెండు నెలలు లేటు కావడంతో ఇప్పుడు రైతులకు ఊపిరి పోసిన వానదేవుడు గ్రామ ప్రజలు మురిసిపోతూ గ్రామ ప్రజలందరికీ పనుల సీజన్ మహిళ కూలీలకు పనులు ఉండడంతో ప్రజలందరూ వ్యవసాయ పనులు మొదలుపెట్టారు



# చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన గుంటుపల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

మాజీ సుడా డైరెక్టర్, కోసూరి రమేష్ గౌడ్ "పెద్దకర్మ" సందర్భంగా వారి చిత్రపటానికి టీ ఎన్జీ ఓ స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోసూరి రమేష్ గౌడ్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆదర్శవంతమైన నాయకుడని, వారి సేవలు మరియు స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎన్జీ ఓ స్ సెంట్రల్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్.జైపాల్ , టీ ఎన్జీ వో స్ యూనియన్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ యర్ర రమేష్, జాయింట్ సెక్రెటరీ బుస చంద్రశేఖర్ , హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**నేషనలిస్ట్ వాయిస్/ చిన్న శంకరంపేట**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని అంబాజీపేట గ్రామానికి చెందిన రజక సంఘ సభ్యులు సుమారుగా 70 మంది సిహెచ్ లింగం,గడ్డమీది రాములు, సిద్ది రాములు , నాగరాజు, బాబు, పోచయ్య , మరియు రజక సంఘం సభ్యులు లిమన ప్రియతమ నాయకులు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్న గారి ఆంజనేయులు గౌడ్, చిన్న శంకరంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, చిన్న శంకరంపేట మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొలుకూరి రాజిరెడ్డి, అంబాజీపేట గ్రామ సర్పంచ్ సబితా రవీందర్ గౌడ్, సూరారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శంభుని రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచందర్, సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెంపటి గ్రామం నుండి జానపద కళాకారుల సంఘం తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితులైన వంగ శంకర్

**నేషనలిస్ట్ వాయిస్ /తుంగతుర్తి**

జానపద కళాకారుల సంఘం తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులుగా నియమితులైన వంగ శంకర్ కి వెంపటి గ్రామ సర్పంచ్ గ్రామ సెక్రెటరీ గ్రామ సిబ్బంది సన్మానం చేయడం జరిగింది ఇట్టి సన్మానంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ శంకర్ గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదగాలని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలని కోరుకోవడం జరిగింది ఇలాంటి పదవులు వెంపటి గ్రామంలో రావడం చాలా సంతోషంగా ఉందని అలాంటి పదవులు మరిన్ని రావాలని గ్రామ పెద్దలు కోరుకోవడం జరిగింది ఈ సన్మానంలో శంకర్ మాట్లాడుతూ నన్ను అధ్యక్షులుగా నియమించినందుకు పెద్దలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



# సుడా చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి

## తద్వారా సామాజిక న్యాయ సూత్రాన్ని పాటించాలి

**శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ(సుడా) అధ్యక్ష పదవిని ఈసారి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.**

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ జూలై 27:**

గత ప్రభుత్వ హయాంలో ఈ పదవిని వెలమ సామాజిక వర్గానికి కేటాయిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. సామాజిక సమీకరణల దృష్ట్యా ఈసారి సుడా చైర్మన్ పదవిని మాదిగలకు కట్టబెట్టాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం మాజీ కన్వీనర్ కనకం విద్యాసాగర్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోస్కి శంకర్ మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి, పార్లమెంట్ ఎన్నికల్లో వెలమ సామాజిక వర్గానికి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ ఈసారి అనాధిగా పార్టీ వెంటే ఉంటున్న మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో మాదిగ సామాజిక వర్గం గణనీయంగా ఉన్నప్పటికీ, ఆ స్థాయిలో రాజకీయ అధికారం, నామినేటెడ్ పదవులు, పాలన అవకాశాలు దక్కకపోవడం శోచనీయమని వారున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 60 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తూ, జనాభా దామాషా ప్రాతిపదికన వారికి రాజకీయ, పాలన పదవులు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన నామినేటెడ్ పోస్టుల భర్తీలో మాదిగ సామాజిక వర్గానికి



సముచిత ప్రాధాన్యత దక్కలేదని వారన్నారు. శాసనసభ ఎన్నికల ముందు పేర్కొన్న చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కరీంనగర్ శాసనసభ నియోజక వర్గంలోనూ 57 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గ ఓటర్లు ఉన్నందున, వారందరూ అనాదిగా కాంగ్రెస్ పార్టీ వెంటే నడుస్తున్నందున శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవిని ఆ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ కు కేటాయించాలని వారు కోరారు. తమది సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీ అని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం పదేపదే ప్రకటిస్తున్నందున ఆ సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. విలేకరుల సమావేశంలో భీమ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస్, రావణ్, కొయ్యడ వినోద్, అనిల్, సురేష్, వాసాల మనోహర్, అనిల్, సతీష్, శంకరయ్య, కొమ్ము బాబు, మాతంగి విష్ణు, రాజు, కనకం కుమార్, గాలిపల్లి ప్రవీణ్,

# పూసాల 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

### - ప్రజలకు మరింత చేరువగా పార్టీ సేవలు

### - మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, జూలై-27 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల పద్నాలుగవ వార్డులో కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు పార్టీ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ఈ కార్యాలయం వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలతో నిరంతరం అందు బాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొ న్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత కౌన్సిలర్ లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్,చింతల రాజు, ఊట్ల వర ప్రదీప్, తొర్రికొండ ప్రభాకర్, అమిరి శెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, వేగోళం గాదాసు మంజుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

### - జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా

**న్యూఢిల్లీ, నేషనలిస్ట్ వాయిస్ జూలై 27:**

దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు. ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, గాదె కరుణాకర్ రావు,వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.




# ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ గ్రామ సర్పంచ్ మంగమ్మ

**నాగర్ కర్నూల్, జులై 27 నేషనలిస్ట్ వాయిస్**

గ్రామపంచాయతీ కార్యాలయం దేవదారి కుంట తండాలో వి బి జి రాంజీ కార్యక్రమంలో ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగమ్మ , గ్రామ ఉపసర్పంచ్ సభావత్ మంగమ్మ , పంచాయతీ కార్యదర్శి చందర్, గ్రామ పెద్దలు యువకులు మహిళా సంఘం సభ్యులు అందరూ పాల్గొనడం జరిగినది



# తొర్రూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

## మండలంలో ఐదు కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

**తొర్రూర్ జులై 27**

తొర్రూర్ మండలం లోని గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి. మండలం లోని గుడిబండ తండా, నాంచారి మనూర్, వెళికట్టే, పెద్ద మంగ్యాతండా, వెంకటాపురం, అమర్ సింగ్ తండా, దుబ్బ తండ, చీకటాయ పాలెం, పత్తేపురం, పోలేపల్లి, ఎస్ వి కే తండా, గుర్తురు, ఖానాపురం, హచ్చుతండా కొమ్మనపల్లి తండా,ల గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ భవనాలు సిసి రోడ్లు మహిళా భవనాలకు శంకుస్థాపనలు చేసినారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్ని ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ప్రజల సౌకర్యార్థం రవాణా గ్రామపంచాయతీ భవనాలు మహిళా భవనాలు నిర్మాణం చేస్తామని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటికి అనుగుణంగా ప్రజా పాలన కొనసాగిస్తాను అని అన్నారు. ఎమ్మెల్యే వెంట తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూణం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజని రాజశేఖర్, తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హేమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మోత్కూరి రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల కుమార్, మడుపల్లి మాజీ ఎంపీటీసీ మహబూబ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచులు వార్డ్ మెంబర్లు నాయకులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# స్వామి వారి దేవాలయంలో వరుణ యాగం

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

వర్షములు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండడం కోసం, దేశం అభివృద్ధి చెందుటకు ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామంలో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు సోమవారం నాడు వరుణ యాగం, విరాట పర్వ పారాయణం నిర్వహించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక బృందం, గ్రా మస్తులు పాల్గొన్నారు.



# దేశ రక్షణలో సైనికుల త్యాగాలు అమోఘం యువతలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందాలి

## - నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ - ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ మరియు డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి నిర్వహణ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

దేశ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టే భారత సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాన్ని అలవర్చుకోవాలని నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.కార్గిల్ విజయ్ దివస్ భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో తీవ్ర ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తిస్తున్న జవాన్ల సేవలను కొనియాడారు. మైనస్ 3 నుండి మైనస్ 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లో, మంచు పర్వతాల మధ్య ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ భద్రత కోసం సైనికులు చేస్తున్న సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. 2009లో తాను శ్రీనగర్, కార్గిల్ ప్రాంతాలతో పాటు లాల్ చౌక్‌ను సందర్శించినప్పుడు సీఆర్‌పీఎఫ్ జవాన్లపై జరిగిన రాళ్ల దాడులను ప్రత్యక్షంగా చూశానని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకాశ్మీర్‌లో పరిస్థితులు గణనీయంగా మెరుగుపడి, అభివృద్ధి మరియు శాంతి నెలకొన్నాయని పేర్కొన్నారు. భారతదేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేయడంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రముఖ శాస్త్రవేత్త డా. ఏపీజే అబ్దుల్ కలాం చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. పోఖ్రాన్ అణు పరీక్షలతో ప్రపంచ వేదికపై భారత్ తన శక్తి సామర్థ్యాలను చాటిందని పేర్కొన్నారు. నేడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత సైన్యం సాంకేతికంగా మరింత బలోపేతమై దేశ రక్షణలో కీలక పాత్ర




పోషిస్తోందని అన్నారు. అలాగే, లివికసిత్ భారత్2047లి లక్ష్య సాధనలో యువత పాత్ర అత్యంత కీలకమని, దేశాభివృద్ధికి ప్రతి యువకుడు బాధ్యతాయుతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక కార్పొరేటర్‌తో పాటు నిర్వాహకులకు మేయర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్న వారంతా "భారత్ మాతా కీ జై"లి, లి"వందే మాతరం" నినాదాలతో దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మి ప్రకాష్, కర్రే పద్మ అనిల్, గాజా రమా శివరాం రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# ఆర్‌ఓబి పనులు మరింత స్పీడప్ చేయండి

## సర్వీస్ రోడ్లు, భూసేకరణతో పాటు అనుబంధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి
## పనుల్లో ఎలాంటి జాప్యం ఉండొద్దు..
## ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా నిర్మాణం పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ చొప్పదండి ప్రధాన రహదారిపై తీగలగుట్టపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి) పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌ఓబి నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతి, ఇప్పటికే పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులపై ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు నాలుగు వైపులా నిర్మించాల్సిన సర్వీస్ రోడ్లు, భూసేకరణ ప్రక్రియ, డ్రైనేజీ, ఇతర అనుబంధ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించాలని, పనుల నాణ్యతలో రాజీ పడొద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని, నిర్మాణ ప్రాంతంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణం ఈ



ప్రాజెక్టులో అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, వాటి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన రెవెన్యూ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఆర్‌ఓబి పూర్తయితే కరీంనగర్‌చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు రైల్వే గేటు వద్ద ఏర్పడే నిరీక్షణకు ముగింపు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. నిర్మాణ పనుల అమలులో ఎదురయ్యే సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించిన కలెక్టర్, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, డీఈ కిరణ్, ఏఈ మధు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 29న సర్, బి ఎల్ ఏ 2 కార్యశాల అవగాహన కార్యక్రమం

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

ఈనెల 29న సర్, బి ఎల్ ఏ 2 కార్యశాల అవగాహన కార్యక్రమానికి తిరువూరు నియోజకవర్గ వర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తిరువూరు కనక రెసిడెన్సి దగ్గర కు హాజరు కావలసిందిగా ఎన్టీఆర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు పోలే శాంతి పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు భోజనం తర్వాత ఒంటిగంటకు సమావేశం నిర్వహించబడుతుందని బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన వలసిందిగా శాంతి కోరారు.

# జిల్లా ప్రజావాణితోపాటు, సీఎం ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యతగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారునికి సమాచారమివ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరమే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 2 దరఖాస్తులు వచ్చాయి. నేటి ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు మేడం శ్రావ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తీగలగుట్ట ఆర్‌ఓబీ పనులపై కేంద్ర మంత్రి ఫోకస్

## - వర్షాకాలంలో ఇబ్బంది రాకుండా చర్యలు
## - ఇప్పటికే అధికారులతో పలుమార్లు సమీక్షలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ సమీపంలోని తీగలగుట్ట ఆర్‌ఓబి నిర్మాణంలో మరింత వేగాన్ని పెంచే విధంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రతిరోజు కరీంనగర్ చొప్పదండి మార్గంలో ప్రయాణికులు పడుతున్న వెతలను తీర్చేందుకు అక్కడ చేపట్టాల్సిన పనులను సత్వరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రతోపాటు ఆర్ అండ్ బి, రైల్వే అధికారులను కోరారు. సర్వీస్ రోడ్లు, భూసేకరణతో పాటు అనుబంధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని ఇదివరకే గుత్తేదారు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు.సేతు బంధు పథకం కింద రూ.154 కోట్లను కేంద్రం నుంచి మంజూరు చేయించినా.. స్థానికంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి చెప్పట్టాల్సిన భూసేకరణలో ఆలస్యం జరిగింది. వంతెనకు ఇరువైపులా నిర్మించాల్సిన సర్వీసు రోడ్ల విషయంలోనూ, డ్రెయినేజీ పరంగా ఆలస్యం అవుతుండటంతో మూడు నెలల కిందట ప్రత్యేకంగా సర్వీస్ రోడ్డుకు కేంద్ర మంత్రి నిధులను కేటాయించారు. అయితే ఈ వర్షాకాలంలోపు పనులు పూర్తవ్వలని గత సమీక్షలో ఆదేశించినా జాప్యం జరిగింది. దీంతో ఈ వానాకాలం లో.. మరింత ఇబ్బంది ఏర్పడుతుందని స్థానిక తీగలగుట్టపల్లి ప్రజలు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి దృష్టికి తేవడంతో.. అక్కడి పనులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. దీంతో సోమవారం కలెక్టర్ చిత్ర మిశ్రా ఆర్వోబీ వద్దకు వెళ్లి అక్కడి నిర్మాణ పురోగతిని గమనించారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాస్తవానికి తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ పనుల తీరుపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ఇప్పటికే పలుమార్లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ ఏడాది చివరిలోగా ఆర్వోబీ పూర్తి చేసి వాహనదారుల ఇక్కట్లను తీర్చాలనే కృతనిశ్చయంతో బండి సంజయ్ ఉన్నారు. కరీంనగర్ సమీపంలోని తీగలగుట్ట ఆర్‌ఓబి నిర్మాణంలో మరింత వేగాన్ని పెంచే విధంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రతిరోజు కరీంనగర్ చొప్పదండి మార్గంలో ప్రయాణికులు పడుతున్న వెతలను తీర్చేందుకు అక్కడ చేపట్టాల్సిన పనులను సత్వరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రతోపాటు ఆర్ అండ్ బి, రైల్వే అధికారులను కోరారు. సర్వీస్ రోడ్లు, భూసేకరణతో పాటు అనుబంధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని ఇదివరకే గుత్తేదారు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు.సేతు బంధు పథకం కింద రూ.154 కోట్లను కేంద్రం నుంచి మంజూరు చేయించినా.. స్థానికంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి చెప్పట్టాల్సిన భూసేకరణలో ఆలస్యం జరిగింది. వంతెనకు ఇరువైపులా నిర్మించాల్సిన సర్వీసు రోడ్ల విషయంలోనూ, డ్రెయినేజీ పరంగా ఆలస్యం అవుతుండటంతో మూడు నెలల కిందట ప్రత్యేకంగా సర్వీస్ రోడ్డుకు కేంద్ర మంత్రి నిధులను కేటాయించారు అయితే ఈ వర్షాకాలంలోపు పనులు పూర్తవ్వలని గత సమీక్షలో ఆదేశించినా జాప్యం జరిగింది. దీంతో ఈ వానాకాలం లో.. మరింత ఇబ్బంది ఏర్పడుతుందని స్థానిక తీగలగుట్టపల్లి ప్రజలు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి దృష్టికి తేవడంతో.. అక్కడి పనులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. దీంతో సోమవారం కలెక్టర్ చిత్ర మిశ్రా ఆర్వోబీ వద్దకు వెళ్లి అక్కడి నిర్మాణ పురోగతిని గమనించారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాస్తవానికి తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ పనుల తీరుపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ఇప్పటికే పలుమార్లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ ఏడాది చివరిలోగా ఆర్వోబీ పూర్తి చేసి వాహనదారుల ఇక్కట్లను తీర్చాలనే కృతనిశ్చయంతో బండి సంజయ్ ఉన్నారు.

# తెలంగాణ జర్నలిస్టుల జట్టుకు మంత్రి పొంగులేటి అభినందనలు

## - ఏపీలో క్రికెట్ టోర్నీ విజేతగా తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల టీమ్
## - కెప్టెన్ గా వ్యవహరించిన ఖమ్మం జర్నలిస్ట్ మానుకొండ రవికిరణ్‌కు ప్రత్యేక ప్రశంసలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**



ఖమ్మం :ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ లయోలా కాలేజీ మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి విజయాన్ని అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంటీవీ ప్రతినిధి మానుకొండ రవికిరణ్ ను మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా ప్రశంసించారు. మన ఖమ్మం జిల్లాకు చెందిన విలేకరి సారథ్యంలో తెలంగాణ జట్టు అంతర్రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్‌గా నిలవడం గర్వకారణమని కొనియాడారు.క్రీడలు మానసికోల్లాసంతో పాటు జర్నలిస్టుల మధ్య ఐక్యతను, రెండు రాష్ట్రాల ప్రతినిధుల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేస్తాయని



# రేషన్ కార్డులో నమోదైన ప్రతి సభ్యులు ఈ కే వై సి చేయించుకోవాలి

**పెన్ పహాడ్ జూలై 27 నేషనలిస్ట్ వాయిస్:**




రేషన్ కార్డు లో నమోదైన ప్రతి కుటుంబ సభ్యులు ఈ కేవైసీ చేయించుకోవాలని లేదా ఐరిస్ ధ్రువీకరణను రేషన్ దుకాణంలో లేదా మీ సేవాలో రేషన్ కార్డు ఈ కేవైసీ జులై 31లోపు తప్పకుండ పూర్తి చేయాలని లేని పక్షంలో ఈ కేవైసీ పూర్తి చేయని కుటుంబాలకు రాయితీ రేషన్ తో పాటు ఆహార భద్రతా కార్డు ద్వారా అందే పలు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు నిలిచిపోయే అవకాశం ఉందని పెన్ పహాడ్ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి తెలిపినారు.ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సూచనల ప్రకారం రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా బయోమెట్రిక్ లేదా ఐరిస్ స్కాన్ ద్వారా ప్రామాణీ కరణ పూర్తి చేయాలన్నారు. కుటుంబంలో ఒక్కరి ఇ-కేవైసీ మాత్రమే పూర్తి చేయడం సరిపోదని కార్డులో పేరున్న ప్రతి సభ్యుడి వివరాలను ధృవీకరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలనుకునే వారు రేషన్ దుకాణం లేదా సమీపంలోని మీసేవా కేంద్రాన్ని సందర్శించవచ్చునని అక్కడ ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ లేదా ఐరిస్ ధృవీకరణ ద్వారా ఇ-కేవైసీ పూర్తవుతుందన్నారు. ఇందుకోసం ఒరిజినల్ రేషన్ కార్డుతో పాటు రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడి ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లడం తప్పనిసరి అన్నారు. ఈ కేవైసి ప్రక్రియను పూర్తి చేయడానికి ఏవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఇది పూర్తిగా ఉచితంగానే చేస్తారని స్పష్టం చేశారు. ఇ-కేవైసీ పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే మాకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన అర్హులకే చేరేలా చూడడం నకిలీ లేదా క్రియాశీలంగా లేని రేషన్ కార్డులను గుర్తించడం లబ్దిదారుల వివరాలను నవీకరించడం కోసం ఈ ఇ-కేవైసీ ప్రక్రియను ప్రభుత్వం చేప ట్టిందన్నారు. అందువల్ల గడువు తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా ఇ-కేవైసీ పూర్తి చేసుకోవాలని రేషన్ కార్డుదారులకు సూచించారు. జులై 31 తర్వాత ఇ-కేవైసీ పూర్తి చేయని కుటుంబాలకు రేషన్ పంపిణీ ఇతర ఆహార భద్రతా సేవల్లో అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున రేషన్ కార్డులో పేరున్న ప్రతి సభ్యుడు తప్ప నిసరిగా ధృవీకరణ పూర్తి చేసుకోవడం అవసరమని తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎల్ నినో ప్రభావం రైతులు అప్రమత్తంగా ఉండాలి - సాదుల పవన్

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్:**

నంగునూరు రైతు వేదికలో సోమవారం ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉందని చెప్పారు. అందువల్ల రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని అన్నారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. తక్కువ నీటితో, తక్కువ కాలంలో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. ఇలా చేస్తే నష్టాలను తగ్గించుకోవచ్చని చెప్పారు. విత్తనాల ఎంపికలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షపాతం తగ్గితే పంటలపై పడే ప్రభావాన్ని వివరించారు. రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల రైతులు, విత్తన డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. విత్తన మేళా ఈ నెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# నూతన కౌన్సిలర్లకు మున్సిపల్ చట్టాలపై అవగాహన కల్పించండి

- అలాగే మున్సిపాలిటీకి వచ్చే నిధులపై కూడా అవగాహన కల్పించాలని అఖిల పక్షా ఐక్యవేదిక డిమాండ్

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

లి మున్సిపల్ సమావేశం కంటే ముందు వనపర్తి మున్సిపల్ కమిషనర్ నిరంజన్ ని మర్యాదపూర్వకంగా కలిసి వనపర్తి కౌన్సిలర్లకు ఇంతవరకు శిక్షణా శిబిరాలు నిర్వహించకపోవడం . వారికి మున్సిపల్ చట్టాల గురించి అవగాహన చేయించడం చేయలేదు కనుక వారు ప్రజలకు సేవ చేయాలంటే విధులపై, నిధులపై అవగాహన కల్పించాలని, జనరల్ ఫండ్, ఎస్ డి ఎస్ డి ఎఫ్ నిధులు, కేంద్ర ప్రభుత్వం నిధులు (15&16 ^వ ఫైనాన్స్ పై అవగాహన కల్పించాలని, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సహకారంతో వనపర్తి అభివృద్ధికి సహకరించాలని, ముఖ్యంగా అత్యవసర సేవలకు ఉపయోగించే జనరల్ ఫండ్ ను సివిల్ వర్క్ లకు ఉపయోగించరాదని ఆ ఫండ్స్ వసూలు కాకుండానే 15 ఫైనాన్స్ నిధులు వాపస్ పోయాయని. ఇకనైనా పన్నులు సరిగా వసూలు చేసి 16 ఫైనాన్స్ నిధులు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# తీరనున్న విద్యార్థుల వ్యథ

- సీఎస్సార్ నిధులతో శౌచాలయ నిర్మాణం
- చొరవ చూపిన కేంద్ర సహాయ మంత్రి సంజయ్
- చొప్పదండిలో ఆరంభమైన 5 టాయిలెట్ల నిర్మాణ పనులు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు శౌచాలయం లేక పడుతున్న దురవస్థను చూసి కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. విద్యార్థుల దురవస్థను తొలగించేందుకు సిద్ధమయ్యారు. వివరాల్లోకి వెళితే...కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 227 మంది బాలురు ఉన్నారు. వీరందరికి కలిపి కేవలం ఒకే ఒక్క టాయిలెట్ ఉంది. అత్యవసర వేళలల్లో విద్యార్థులు నరకయాతన ను అనుభవిస్తున్నారు. గంటల తరబడి వరుసలో నిలబడి అవస్థలు పడుతున్నారు. ఈ తీరుపై వారి వ్యథ తో కూడిన వార్త కథనాన్ని చూసి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే అక్కడ విద్యార్థుల బాధలు తీరే విధంగా శౌచాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ప్రభుత్వ నిధులతో అనుమతులు, టెండర్లు ఆలస్యమవుతునందని భావించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్( సీఎస్ఆర్) నిధులతో నిర్మాణానికి చొరవ చూపించారు. మంత్రి ఆదేశాలతో మలయప్ప ఫౌండేషన్ ప్రతినిధులు ౹ూజూ కు సంబంధించిన జూ= నిధులతో పాఠశాల ప్రాంగణంలో 5 మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా సోమవారం నిర్మాణానికి ముగ్గు పోశారు. వీలైనంత తొందరగా మూత్రశాలలను నిర్మించి విద్యార్థుల వెతలను తీరుస్తానని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మంత్రి తీసుకున్న నిర్ణయం, సంస్థ తోడ్పాటుకు పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# టీజీటీ,పీజీటీ మ్యాథ్స్ పోస్టుల ఉల్లంఘనపై కలెక్టర్ కి ఫిర్యాదు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్ (జూలై27)**




మహాత్మాజ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల ( మెట్ల చిట్టాపూర్) లో టీజీటీ, పీజీటీ మ్యాథ్స్ పోస్టుల నియామకాలలో నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి బిజెపి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సుంకేట విజయ్ సోమవారం జగిత్యాల కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్ పోస్టులకు ఈ నెల 8న డెమో నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. అయితే మెట్ల చిట్టాపూర్ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీజీటీ మ్యాథ్స్, పీజీటీ మ్యాథ్స్ పోస్టులకు మాత్రం ఎలాంటి పత్రికా ప్రకటన ఇవ్వకుండా, డెమో లేకుండానే ఆర్సీఓ అంజలి, డీసీఓ సుస్మితలు ఇద్దరిని నేరుగా నియమించారని,ఇది నియామక నిబంధనలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా,అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇందులో డబ్బులు తీసుకొని కొందరికి మాత్రమే అక్రమంగా ఉద్యోగాలు ఇప్పించినట్లు ఆరోపణలు వచ్చాయని, అందువల్ల ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిబంధనలను ఉల్లంఘించిన ఆర్సీఓ, డీసీఓ లపై చర్యలు తీసుకోవడంతో పాటు డెమో లేకుండా జరిగిన నియామకాలను రద్దు చేసి, అన్ని పోస్టులకు పారదర్శకంగా డెమో నిర్వహించి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
## సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
## కొనమొళ్ల శ్రీనివాస్

**శంషాబాద్. జులై 27. నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన వారికి 250 గజాల చొప్పున ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ శంషాబాద్ తహసిల్దార్ అమరలింగం గౌడ్ కు మెమోరాండం అందజేశారు . కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొనమొల్ల . శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన వారిని గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు అందజేస్తామని శాసనసభ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో కీలకపాత్ర వహించి గ్రామస్థాయిలో ఉద్యమాన్ని నడిపిన వారికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చి ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. తాసిల్దార్ అమరలింగం గౌడ్ ను కలిసిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గూడెపు అశోక్ , చిన్నగండు రాజేందర్, మంచర్ల హరి కృష్ణ., పెదిరిపాటి మురళి గౌడ్, =.రమేష్ , పరందములు, సాగర్,హనుమంత్, రమేష్ రాథోడ్, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు శాఖలో కృత్రిమ మేధస్సు (AI) సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై శిక్షణ

- పీటీసీలో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం
- ఆధునిక సాంకేతికతతో నేర నియంత్రణ, దర్యాప్తులో మరింత సామర్థ్యం పెంపే లక్ష్యం

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న "ఘ× ఖఅఐ ఎవఎప్త్రఅశీశ్రీశీస్త్రఅవం శీట ౹ాశీశ్రీఅఙవ ఐవజూఖతీఎవత్" శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (౹ుజ)లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు శాఖ కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు (ఘ×), డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజా భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018, 2020 మరియు 2024 బ్యాచ్‌లకు చెందిన కానిస్టేబుళ్లకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మూడు కమిషనరేట్లు (నిజామాబాదు,కరీంనగర్, సిద్దిపేట) ఆరు జిల్లాలకు(ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి, ఆసిఫాబాద్) చెందిన పోలీసు సిబ్బందికి మొత్తం 11 దశల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ప్రతి దశలో 80 మంది కానిస్టేబుళ్లు పాల్గొంటారని, ప్రతి బ్యాచ్‌కు ఐదు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నట్లు వివరించారు. శిక్షణలో భాగంగా ఘ× ఆధారిత పోలీసింగ్, డిజిటల్ సాక్ష్యాల నిర్వహణ, సైబర్ నేరాల గుర్తింపు మరియు నివారణ, స్మార్ట్ సర్వైలెన్స్ వ్యవస్థలు, దర్యాప్తులో సాంకేతిక వినియోగం, డేటా విశ్లేషణ, నైతిక విలువలు, గోప్యతా నిబంధనలు, చట్టపరమైన అంశాలపై నిపుణులచే ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది సాంకేతికంగా మరింత నైపుణ్యం సాధించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు.




తెలంగాణ పోలీసు శాఖను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సాంకేతికంగా మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ ఏసీపీ గంగాధర్, ఏసీపీ లు విజయపాల్ రెడ్డి, బి. నారాయణ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ జులై 27**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 250 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటరుని కలవండి

- ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములను చేయండి..
- ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు..
- పటాన్చెరు ప్రగతిలో ప్రతి ఓటు అత్యంత కీలకం..
- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని.. పటాన్చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందాలంటే అర్హత కలిగిన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ వివరాలు సమర్పించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో ఎస్ఐఆర్ అంశం పైన ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆశించిన మేరకు జరగడంలేదని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం వరకు 61.21 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు ప్రతి రోజు కాలనీలలో తిరుగుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పాల్గొనని ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి.. తమ వివరాలు నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీలు బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను తొలగించే అవకాశం ఉందని.. ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుందని..రాబోయే వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసుకొని ముందుకు కొనసాగాలని సూచించారు. సమిష్టి కృషితో ఎస్ఐఆర్ అంశంలో రాష్ట్రంలోనే నంబర్ వన్ గా పటాన్చెరు నియోజకవర్గాన్ని నిలపాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, పాండు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు ఉపేందర్, శ్రీకాంత్, కుమార్ గౌడ్, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, కొమరయ్య, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 19వ డివిజన్ రేకుర్తిలో రూ.15వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన

- ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగర ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలను కల్పించే దిశగా నగరపాలక సంస్థ మరో కీలక అడుగు వేసింది. నగరపాలక సంస్థ 19వ డివిజన్ రేకుర్తి ప్రాంతంలో 15వ ఆర్థిక సంఘం (15th Finance Commission) నిధులతో చేపట్టనున్న మంచినీటి పైపులైన్ పనులకు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్తో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, వేగంగా విస్తరిస్తున్న నగర అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన తాగునీటిని ప్రతి ఇంటికి అందించేందుకు నగరపాలక సంస్థ పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైపులైన్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ సుదగోని మాధవి కృష్ణ కార్పొరేటర్లు పర్వతం మల్లేశంగుగ్గిళ్ల జయశ్రీ మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలి

- ఎన్యుమరేటర్ ఫారాలను వెంటనే తిరిగి ఇవ్వాలి
- శంషాబాద్ తహసిల్దార్ అమర లింగం గౌడ్.

**శంషాబాద్. జూలై 27. నేషనలిస్ట్ వాయిస్.**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు అందజేసిన ఎన్యుమరేటర్ ఫారాలను సరియైన ఆధారాలతో పూర్తిచేసి తిరిగి అప్పగించాలని శంషాబాద్ తహసిల్దార్ అమరలింగం గౌడ్ సూచించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అమరలింగం గౌడ్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామాలలో సర్పంచులు పంచాయతీ సభ్యులు గ్రామ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్ ఐ ఆర్ కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా చూడాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన గడువు మరో వారం రోజుల్లోనే ముగియనుండడం తొ ప్రజలు ప్రభుత్వ సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. బి ఎల్ ఓల ద్వారా అందుకున్న ఎన్యుమరేటర్ ఫారాలను తగిన విధంగా పూర్తిచేసి సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేసి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు. ఏంయుమరేటర్ ఫారాలు తిరిగి ఇవ్వని పక్షంలో ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉంటుందని ముందుగానే జాగ్రత్త పడి సకాలంలో వాటిని తిరిగి ఇవ్వాలని సూచించారు.



# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్ - జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా

**హుజూరాబాద్ / న్యూఢిల్లీ, జూలై 27**

దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు. ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ






పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.

## కందులు, పెసలు, నూనెగింజల పంటలు సాగు చేసేలా ప్రోత్సహించండి

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలి

గ్రామాల వారీగా పంటల వివరాలు సేకరించండి..- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్: నేషనలిస్ట్ వాయిస్**

ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు. వర్షాభావ పరిస్థితులను రైతులకు పూర్తిగా వివరించి, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు వారిని చైతన్యపరచాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా కందులు, పెసలు, నూనెగింజల పంటలు, ఇతర పప్పుధాన్యాలు, కూరగాయల సాగును పెద్ద ఎత్తున చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్ద ఎత్తున రైతులు చేపట్టేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారనే వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించి, ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉన్నందున రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించి, పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారులు గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ రైతులకు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ సాంకేతిక అధికారులు పాల్గొన్నారు.



## ఆరు నెలలుగా పారుతున్న మురుగునీరు - నిద్రపోతున్న అధికారులు

- బిజెపి ధ్వజం మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు వినతిపత్రం అందజేసిన నాయకులు

**శంషాబాద్. జూలై 27. నేషనలిస్ట్ వాయిస్.**

జిహెచ్ఎంసి పరిధిలోని శంషాబాద్ లో రోడ్లపై మురుగునీరు పారుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బాపు శ్రీనివాస్ బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాల్లగూడ వరకు ఆరు నెలలుగా మురిగునీరు ఏరులై పారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు రెండువైపులా మురిగినీరు నిలిచిపోవడంతో దుర్వాసన దోమలు పెరిగిపోయి పాఠశాలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని పేర్కొంటూ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు సోమవారం మెమోరాండం అందజేశారు. మురుగునీరు పారుతుండడంతో బిజెపి కార్యకర్తలు ఆందోళనకు దిగారు ఈ సమస్యపై బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలకు అండగా నిలిచారు. మురిగునీటిలో నడుచుకుంటూ వెళ్లి పరిస్థితి పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెవైయం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరు నెలలుగా ప్రజలు మురికినీటితో ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులు కళ్ళు మూసుకుని కూర్చున్నారు. ఇది ప్రజా ఆరోగ్యానికి పెద్ద ముప్పు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి రాల్లగూడ వరకు రోడ్డుకు ఇరువైపులా పారుతున్న మురుగునీటికి వెంటనే శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు సమస్యను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ జనరల్ సెక్రెటరీ ఎం విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ బీజేవైఎం అధ్యక్షుడు వంశీ యాదవ్ , మహిపాల్ రెడ్డి, కొలను జగజీవన్ రెడ్డి, జనార్ధ,న్, గోరక్ కుమార్, వినయ్ గౌడ్, కొత్త రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరు అంతర్‌జిల్లా నేరస్థులను అరెస్ట్ చేసిన: ఆర్ సి పురం పోలీసులు

**రామచంద్రపురం / నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా :సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఓ రాబరీ కేసును ఛేదించారు. ఈ వ్యవహారంలో ఇద్దరు అంతర్‌జిల్లా నేరస్థులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 5 మోటార్ సైకిళ్లు, ఒక రెడ్‌మీ నోట్-11 ప్రో మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఏసీపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ రాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలో చందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని హుడా కాలనీలో ఉన్న ఒక గుడిసె వద్దకు ఈ నిందితులు వెళ్లారు.అక్కడ ఒంటరిగా ఉన్న బాధితుడిని తాగునీరు కావాలని అడిగి, అనంతరం కత్తితో బెదిరించి దాడి చేశారు. అతని వద్ద ఉన్న రెడీమి నోట్ -11 ప్రో మొబైల్ ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు (జతీఅఎవ చీశీ. 795/2026, ఖ/o 309 (6) దీచీ) చేసిన పోలీసులు రంగంలోకి దిగారు. సీసీటీవీ ఫుటేజీలు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా జులై 26న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన నిందితులు ాా1 ఉజ్జార్ల విష్ణువర్ధన్ (21) వృత్తి మేస్త్రీ, శివాలల్ నగర్, మంగళహాట్, హైదరాబాద్,ాా-2 దండుగుల భాను ప్రసాద్ (25) వృత్తి పెయింటర్, నివాసం రాజీవ్ గృహకల్ప, పాపిరెడ్డి కాలనీ, శేరిలింగంపల్లి. ఈ ఇద్దరు నిందితులు చందానగర్ రాబరీతో పాటు మొత్తం 11 కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు అంగీకరించారు. వీరిలో నిందితుడైన విష్ణువర్ధన్ పై గతంలో రాబరీ, ాాజూా మరియు వాహన చోరీల కింద 11 కేసులుండగా.. భాను ప్రసాద్ పై గతంలో 14 బైక్ చోరీ కేసులు నమోదు ఉన్నాయని ఏసిపి శ్రీనివాస్ తెలిపారు.



## "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా కలాం సేవలు యావత్ దేశానికి స్ఫూర్తి"ఎమ్మెల్యే మేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు డాక్టర్ కలాం భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన గొప్ప శాస్త్రవేత్త అని గుర్తు చేశారు సాధారణ కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఆయన జీవితం ప్రతి భారతీయ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.యువత పెద్ద కలలు కనాలని, వాటిని కృషి, పట్టుదలతో సాకారం చేసుకోవాలని డాక్టర్ కలాం అందించిన సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలవాలన్నారు.దేశ రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## లింగాల మండల రైతు వేదికలో విజయవంతంగా విత్తన మేళా నిర్వహణ

వ్యవసాయ అధికారి అనిల్ వ్యవసాయ అధికారి అనిల్

**నాగర్ కర్నూల్, జులై 27 నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా సిడి వేల విజయవంతంగా నిర్వహించబడింది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరమున్న పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని కంది, పెసర, మినుము, ఉలవలు, అలసంద, ఆముదం, జొన్న, సజ్జ, రాగి, నువ్వులు, కూరగాయలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల విత్తనాల గురించి వివరాలు తెలుసుకొని అవసరమైన విత్తనాలను కొనుగోలు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగం, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. రైతులు ప్రభుత్వ సూచనలను పాటించి పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని సూచించారు.ఈ విత్తన మేళాలో మండలంలోని విత్తన విక్రయ డీలర్లు వివిధ రకాల నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచి విక్రయించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ గుండూరు అనిల్, వ్యవసాయ విస్తరణ అధికారులు , వ్యవసాయ శాఖ సిబ్బంది, విత్తన విక్రయ డీలర్లు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గెస్ట్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఖాళీ

- ఈనెల 29లోపు అభ్యర్థులు దరఖాస్తు చేసు కోవాలి

- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 27 జూలై( నేషనలిస్ట్ వాయిస్ )**



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ బి.ఎ. ఆనర్స్ పొలిటికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియం సబ్జెక్టు లతోపాటు పీజీ ఎం.ఏ. పొలిటికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి ఇంగ్లీష్ మీడియం బ్యాక్ గ్రౌండ్ కలిగిన అభ్యర్థులు ఈనెల 29వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. సంబంధిత సబ్జెక్టులో 55 శాతం (ఎస్సీ/ఎస్టీలకు 50%) మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అయితే పీహెచ్డీ, నెట్, సెట్ వంటి అత్యున్నత విద్యార్హతలు కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఈ సబ్జెక్టు బోధించే అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ఉండాలని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ మరియు డెమోలను మంచిర్యాలలోని ప్రభుత్వ ఐడి డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐడి కళాశాల ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూ మరియు డెమో తేదీలను అభ్యర్థులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ చెప్పారు. ఇతర వివరాలకు 9959269975 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.




## పేదలకు అండగా సీఎం సహాయ నిది - టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(జూలై 27)**

పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. సోమవారం వారి నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 6 లక్షల 25వేల గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని,ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేయడం జరుగుతుందనన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు కొడిమ్యల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,ఇబ్రహీంపట్నం మండల ఫిషర్మన్ అధ్యక్షులు మగ్గిడి నందం,కల్లెడ గంగాధర్,మహబూబ్ ఖాన్, బైండ్ల శ్రీకాంత్,చిలువేరి గంగాధర్,ఎట్టేం మల్లేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి ప్రజలను సమన్వయం చేసుకొని అభివృద్ధికి సహకరించాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచన

**శంషాబాద్. జులై 27. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలను సమన్వయం చేసుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నడపడానికి ముందుకు రావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. శంషాబాద్ ఎంపీడీవో మున్ని అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామాలలో సర్పంచులు పంచాయతీ సభ్యులు గ్రామ కార్యదర్శి కలిసి ప్రజలను సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేద ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు . ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను వారు నివసిస్తున్న ప్రదేశాలలోనే నిర్మించుకునే విధంగా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నదని లబ్ధిదారులు మరికొంత మొత్తాన్ని కలుపుకొని అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. గ్రామాలలో ఇల్లు లేని పేదవారిని సర్పంచులు గుర్తించి వారి పేర్లను సిఫారసు చేయాలని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో సైతం ప్రజలు నివసిస్తూ పనులు చేసుకుంటున్న ప్రదేశాలలోనే పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం కృత నిక్షయముతో ఉన్నదని ప్రకాష్ గౌడ్ తెలిపారు. శంషాబాద్ మండలానికి ప్రభుత్వం తగినన్ని హిందీలో మహిళను మంజూరు చేసిందని అర్హులైన వారందరికీ అందజేస్తామని తెలిపారు. సమావేశంలో ఎండిఓ మున్ని, తహసిల్దార్ అమర లింగం గౌడ్, ఎంపీ ఓ రమేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్మాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్. పెద్ద తూప్రా తండా సర్పంచ్ బిక్యా నాయక్, సర్పంచులు మౌనిక ఆంజనేయులు ముదిరాజ్, కుక్కల ఇందిరమ్మ, ప్రభాకర్ గౌడ్, పొగాకు రామ్ గోపాల్, రవి నాయక్, మల్చలం లక్ష్మీ లింగమయ్య, సుమలత రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ నూతన సిఐని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శంషాబాద్. జూలై 27. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సురేందర్ రెడ్డిని శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం కలిసి శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడిగంటి చంద్రారెడ్డి నీరటి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం కలిసి సురేందర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు దండు ఇస్తారి, చిన్న గోల్కొండ సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనగానే శ్రీకాంత్ గౌడ్, సర్పంచులు ప్రభాకర్ గౌడ్, మూడవత్ బిక్యా నాయక్, రవి నాయక్, మౌనిక ఆంజనేయులు ముదిరాజ్, మల్చలం లక్ష్మీ లింగమయ్య, కళ్ళే బిక్షపతి , పార్టీ నాయకులు దేవరకొండ రమేష్ యాదవ్, మైలారం బిక్షపతి, మల్లికార్జున యాదవ్, సిద్దయ్య,, చందు ముదిరాజ్ తదితరులు సిఐ సురేందర్ రెడ్డి ని కలిసి అభినందించారు .



# జ్ఞాపకార్ధ స్తుతి కూడిక కార్యక్రమాలు పాల్గొన్న గుంటుపల్లి శ్రీనివాసరావు - ఉద్యోగ సంఘాల నాయకులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

సోమవారం సత్తుపల్లి లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగిన, టీ ఎన్జీ ఓ స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి బావ . దివంగత చెట్టుపోగు సురేష్. జ్ఞాపకార్ధ స్తుతి కూడిక కార్యక్రమంలో. టీ ఎన్జీ ఓ స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు & టీజెఏజెఎసి జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి పాల్గొని, సురేష్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, సురేష్ సేవాభావం, సౌమ్య స్వభావం, సమాజంపై ఆయనకున్న అంకితభావం చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీ ఎన్జీ ఓ స్ సెంట్రల్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్.జైపాల్ , టీ ఎన్జీ ఓ స్ యూనియన్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ యర్ర రమేష్ , రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షులు మెట్టు వీరన్న , హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు , కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు , కోశాధికారి కంభం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా డాక్టర్ రఘు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(జూలై27)**



టీఆర్ఎస్( తెలంగాణ రక్షణ సేన) కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా డాక్టర్ రఘును పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు.ఈ మేరకు సోమవారం అధికారిక నియామకపత్రాన్ని విడుదల చేశారు.ఇటీవల కోరుట్లలో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో డాక్టర్ రఘు తన అనుచరులతో కలిసి తెలంగాణ రక్షణ సేనలో చేరిన సంగతి తెలిసిందే.ఆ సభలో కవిత మాట్లాడుతూ "డాక్టర్ రఘు చేరికతో పార్టీకి వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లైందని కోరుట్ల నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో డాక్టర్ రఘును అసెంబ్లీకి పంపేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.డాక్టర్ రఘును కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడం ద్వారా పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, సంస్థాగత విస్తరణకు వేగం పెరుగుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. నియామకంపై పార్టీ శ్రేణులు, డాక్టర్ రఘు అనుచరులు హర్షం వ్యక్తం చేశారు.

# శోభాయాత్ర (ఊరేగింపు)

- ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డి సాయి మందిరం

16వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

సోమవారం నగర శోభాయాత్ర (ఊరేగింపు) నిర్వహించారు . వరప్రదాత షిర్డి సాయిమందిర్ కోలాట బృందం వారి "కోలాటము" తో మేళతాళములతో , విద్యుత్కాంతి దీపాలతో , అశేష భక్తజన సందోహంతో , దీక్షా స్వాముల నగర సంకీర్తనలతో , నృత్యములతో వైభవోపేతంగా స్వామివారి ఊరేగింపు గాంధీ చౌక్ , కమాన్ బజార్ , పాత మున్సిపాలిటీ , పాత బస్టాండ్ , మయూరి సెంటర్ మీదిగా జరిగింది . ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , మందిర ప్రధాన పూజారులు కిరణ్ శర్మ , జనార్ధన చార్యులు , అర్వపల్లి నిరంజన్ , పివిడి ప్రసాద్ , కురువేళ్ళ జగన్ మోహన్ రావు , వేల్పూరి సత్యనారాయణ , డాక్టర్ వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు , కాకరపర్తి , సూర్యనారాయణ పాల్గొన్నారు .



# అభివృద్ధికి ఆమడ దూరంలో చిట్కుల్ సనా వెంచర్ 1

-15 ఏళ్లయినా రోడ్లకి మోక్షం లేదు

- సనా వెంచర్ 1 దశ మారేదెప్పుడు?

- ఇంటర్నల్ రోడ్లు వేసేదెప్పుడు?

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక ఇబ్బందులు

- వర్షం వస్తే కాలనీకి వెళ్లడం కష్టమే

- గుంతలమయంగా మారిన కాలనీ మెయిన్ రోడ్

**పాటన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఇస్నాపూర్ పరిధిలోని సనా వెంచర్ ఫేస్ వన్ కాలనీ, హైదరాబాద్ కి దూరంగా ఉన్న గ్రామాలు, కాలనీలు కూడా అభివృద్ధికి చిరునామాగా మారుతున్న రోజులివి. అయితే గ్రేటర్ హైదరాబాద్ కి ఆనుకుని ఉన్న ఇస్నాపూర్ మునిసిపాలిటీలో భాగమయిన చిట్కుల్ గ్రామ పరిధిలోని సనా వెంచర్ 1 రమణీయ కాలనీ అభివృద్ధికి నోచుకోవడం లేదు. 2009లో ఏర్పాటైన సనా వెంచర్ 1 లో 250 వరకూ ఇండిపెండెంట్ ఇళ్ళున్నాయి. ఇది చీన 65 మరియు నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రధాన రహదారులకు సమీపంలో ఉంది. అయితే ఈ కాలనీకి సంబంధించి గత పదేళ్ళుగా ఎలాంటి అభివృద్ధి లేదు. ఇంటర్నల్ రోడ్లు లేవు. గత ఎన్నికల సమయంలో రెండుమూడు ఇంటర్నల్ రోడ్లు వేశారు. ఆ తర్వాత మిగతా రోడ్ల గురించిన ఊసేలేదు. గతంలో చిట్కుల్ గ్రామ పంచాయితీలో ఈ కాలనీ భాగంగా ఉండేది. తర్వాత ఇస్నాపూర్ మునిసిపాలిటీలో కలిపారు. మునిసిపాలిటీలోకి మారినా సనా వెంచర్ 1 రూపురేఖలు మాత్రం మారలేదు. పెద్ద పెద్ద నేతలు కాలనీకి వచ్చి మీకు అది చేస్తాం.. ఇది చేస్తాం అని హామీలు ఇవ్వడం తప్ప అవి అమలుకు నోచుకోలేదు.గత మూడు పర్యాయాలుగా పటన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. గతంలో చిట్కుల్ గ్రామానికి చెందిన నీలం మధు సర్పంచ్ గా ఉండేవారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. తర్వాత మెదక్ ఎంపీగా కాంగ్రెస్ తరఫున నీలం మధు పోటీచేసి ఓటమి పాలయ్యారు. సనా వెంచర్ తో ఆయనకు ఎంతో అనుబంధం ఉంది. అయితే ఏమయిందో ఏమో గానీ కాలనీ ప్రతినిధులు కలిసినా అటు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గానీ, కాంగ్రెస్ నేత నీలం మధు గానీ కాలనీ గురించి పట్టించుకోవడం లేదు. ఇటీవల కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని పటన్ చెరులోని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందచేశారు. తర్వాత కాలనీకి వచ్చి ఇంజనీరింగ్ ప్రతినిధులు ఇంటర్నల్ రోడ్ల గురించి అంచనాలు రూపొందిస్తారని హామి ఇచ్చారు గానీ అది అమలు కాలేదు. కాలనీలో మిషన్ భగీరథ నీళ్ళు కూడా ఎప్పుడొస్తాయో ఎవరికీ తెలీదు. కాలనీలోని బోర్లు కూడా నీళ్ళు రాక ఇబ్బంది పడుతున్నారు. ఇక కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సరిగా లేక వర్షాకాలం కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్ట్రీట్ లైట్లు కూడా సరిగా వెలగడం లేదు. ఉద్యోగాల నిమిత్తం




బయటకి వెళ్ళి అర్ధరాత్రి ఇంటికి చేరేవారికి ఇబ్బందులు తప్పడంలేదు. పటన్ చెరు నుంచి వచ్చి ఇస్నాపూర్ లో దిగి కాలనీకి రావడం కష్టంగా మారుతోంది. దీనికి తోడు జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఇస్నాపూర్ టు పటన్ చెరు ఫ్లై ఓవర్ కారణంగా రోడ్లు దాటడం కష్టంగా మారింది. కాలనీలో సమస్యలు పరిష్కరించాలని సనా వెంచర్ 1 కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరుతోంది. రోడ్ల సమస్య తీర్చాలని, కాలనీ అభివృద్ధికి సహకరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఉద్యోగుల పోరుబాట

- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు వినతిపత్రం అందజేత - అసెంబ్లీలో గళం ఎత్తుతామన్న మాజీ మంత్రి గంగుల

- రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా కొనసాగుతున్న జన జాగరణ కార్యక్రమం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఞూ) పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్‌తో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఖాఞూఞుఖ) ఆధ్వర్యంలో చేపట్టిన 'జన జాగరణ' కార్యక్రమం జోరందుకుంది. ఇందులో భాగంగా కరీంనగర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్.. సీపీఎస్ ఉద్యోగుల పక్షాన అసెంబ్లీలో గళం విప్పుతామని స్పష్టం చేశారు. వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాడుతామని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

**రూ.3-4 వేల పెన్షన్‌తో కుటుంబాలు ఎలా గడపాలి?: స్థిత ప్రజ్ఞ ఆవేదన**

ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ.. జూలై 11న ప్రారంభించిన జన జాగరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పర్యటిస్తూ.. మొత్తం 119 మంది ఎమ్మెల్యేలను కలుస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2 లక్షల 60 వేల మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఏకైక ఆకాంక్ష పాత పెన్షన్ పునరుద్ధరణేనని తేల్చిచెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.



**రిటైర్డ్ ఉద్యోగుల దుస్థితి:**

సీపీఎస్ విధానం వల్ల రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కేవలం రూ.3,000 నుంచి రూ.4,000 మాత్రమే పెన్షన్ వస్తోందని.. ఈ నామమాత్రపు మొత్తంతో దినసరి కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈయూ వివిధ స్థాయిల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పూరిగుడిసెల్లో నివసిస్తున్న వారి వివరాలు పక్కాగా సేకరించండి

- అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్: నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యాలను సమర్ధవంతంగా సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీడం గంగారాం, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్‌తో పాటు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల వివరాలను గ్రామాల వారీగా పకడ్బందీగా సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను ఎంపీడీవోల సమన్వయంతో పూర్తి చేయాలని, గృహ నిర్మాణ శాఖ, జిల్లా పరిషత్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని, వివిధ దశల్లో ఉన్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్లను రద్దు చేయాలని కోరుతున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేకంగా సేకరించాలని, అలాగే సాంకేతిక సమస్యల కారణంగా ఎల్-3 జాబితాలో నమోదైన అర్హులైన లబ్ధిదారులను పరిశీలించి ఎల్-1 జాబితాలోకి మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా, మొదటి విడతలో ఇళ్లు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలను సేకరించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యసాధనలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి పథకం విజయవంతం కావడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.



# ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కలిసిన సర్పంచుల సంఘం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

సోమవారం కోయగూడెం గ్రామం లో శాసనసభ్యులు కోరం కనకయ్య స్వగృహంలో మర్యాదపూర్వకంగాకలిసిన,మండల సర్పంచుల సంఘం అధ్యక్షు లు ఇట్ట శ్రీనివాసరావు , నూతనంగా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ని కలిసి వారి ఆశీస్సులు తీసుకొని శాలువాతో సత్కరించడం జరిగింది , ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇట్ట శ్రీనివాస్ రావుకు అభినందనలు తెలిపి శు భాశీస్సులు తెలిపారు సంఘ అభివృద్ధికి కృషిచేసి మండల ప్రజల అభిమానాలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో తాళ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లమోతు వెంకట నరసయ్య తోటకూర శీను హెచ్ బ్రహ్మం కొనకంచి నాగేశ్వరావు పాల్గొన్నారు





# మత్తు రహిత యువతతోనే వికసిత్ భారత్ సాధ్యం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

## - వాగేశ్వరి కళాశాలలో ఘనంగా "నశా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విద్య, నైపుణ్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగే యువతే వికసిత్ భారత నిర్మాణానికి బలమైన పునాది అవుతుందని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన "నశా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్"లి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, యువత తమ జీవిత లక్ష్యాల సాధనలో ఎలాంటి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకూడదని సూచించారు. దేశ అభివృద్ధికి యువశక్తే ప్రధాన బలమని, యువత సక్రమ దిశలో పయనిస్తేనే భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. తాను కేవలం నగర మేయర్‌గా మాత్రమే కాకుండా ఒకప్పుడు నెహ్రూ యువ కేంద్ర (చీఖ) వాలంటీర్‌గా గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న యువకుడినని గుర్తు చేసుకున్నారు. సమాజానికి నిస్వార్థంగా సేవ చేసిన వారిని ప్రజలు ఎప్పటికైనా గుర్తించి గౌరవిస్తారని, అదే తన ప్రజా జీవితానికి పునాదిగా నిలిచిందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో చిన్న వయసులోనే కరీంనగర్ నగర మేయర్‌గా సేవ చేసే అవకాశం లభించడం తన వ్యక్తిగత విజయం కాదని, యువతపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి యువకుడు సమాజం కోసం ఆలోచిస్తూ ముందుకు సాగితే నాయకత్వ అవకాశాలు సహజంగానే వస్తాయని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రతిపాదించిన లి"వికసిత్ భారత్ ఏ2047"లిలి లక్ష్య సాధనలో యువత పాత్ర అత్యంత కీలకమని మేయర్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలంటే విద్యతో పాటు నైపుణ్యం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానం, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు, దేశభక్తి వంటి విలువలను ప్రతి యువకుడు అలవరచుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "నశా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" ఉద్యమం యువతను మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉంచి, వారి శక్తి, ప్రతిభ, సామర్థ్యాలను దేశ నిర్మాణంలో వినియోగించేందుకు ప్రారంభించిన మహత్తర కార్యక్రమమని వివరించారు. భారత అంతరిక్ష రంగంలో యువత సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ స్కైరూట్ ఏరోస్పేస్ యువ ఇంజినీర్ల ప్రస్థానాన్ని ఉదాహరణగా చెప్పారు. చిన్న కలతో ప్రారంభమైన వారి ప్రయాణం నేడు భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిందని, లక్ష్యంపై నమ్మకం, కష్టపడి పనిచేసే తత్వం, దేశంపై ప్రేమ ఉంటే ఏ యువకుడైనా అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలడని పేర్కొన్నారు. నేటి కళాశాల విద్యార్థులలోనే రేపటి శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజినీర్లు, ఐఏఎస్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారని అన్నారు. ఒక తప్పు అలవాటు జీవితాన్ని నాశనం చేస్తుందని, కానీ ఒక మంచి లక్ష్యం జీవితాన్ని మాత్రమే కాదు





దేశ భవిష్యత్తును కూడా మార్చగలదని చెప్పారు. విద్యార్థులు తమ జీవితాన్ని మత్తుకు కాకుండా విజ్ఞానానికి, ఆవిష్కరణలకు, పరిశోధనలకు అంకితం చేయాలని పిలుపునిస్తూ, "మత్తుకు దూరంగా ఉండండి... మీ లక్ష్యాలకు దగ్గరగా ఉండండి. సిగరెట్ కాదు... సైన్స్‌ను పట్టుకోండి. మత్తు కాదు... మేధస్సే మీ అసలైన శక్తి" అని ఉద్బోధించారు. కార్యక్రమంలో నిర్వహించిన డాన్స్, సంగీతం, నుక్కడ్ నాటక్, డిబేట్, పెయింటింగ్, రీల్ మేకింగ్, స్లోగన్ రైటింగ్, స్లామ్ పోయెట్రీ వంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై సమాజంలో చైతన్యం తీసుకువచ్చే వేదికలుగా నిలుస్తాయని కొనియాడారు. ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులకు గర్వకారణంగా, సమాజానికి ఆదర్శంగా, దేశ అభివృద్ధికి తోడ్పడే బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షించిన మేయర్, కరీంనగర్ నగరంలో యువత అభివృద్ధి, నైపుణ్య వికాసం, సామాజిక చైతన్యానికి సంబంధించిన ప్రతి మంచి కార్యక్రమానికి నగరపాలక సంస్థ తరఫున ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# రక్ష క్లినిక్ ప్రారంభోత్సవం

## - ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

ఖమ్మం: ఖమ్మం నగరంలోని బైపాస్ శ్రీశ్రీశ్రీ సమీపంలోని విజయనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రక్ష క్లినిక్ ను ఆదివారం మాజీ కార్పొరేటర్ పైడిపల్లి, సత్యనారాయణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ క్లినికల్ కార్డియో ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ కిరణ్ కుమార్ గుదిగొండ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలను అత్యంత అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో రక్ష క్లినిక్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక వైద్య నదుపాయాలతో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఆకెన పవన్, చింతల రమేష్, తుమ్మల సురేష్, మట్టా వెంకటేశ్వరరావు, నల్లమోతు రామకృష్ణ, మండేపూడి కృష్ణయ్య, పుసులూరి నాగేశ్వరరావు, నల్లమోతు శ్రీనివాసరావు, ఆస్పత్రి సిబ్బంది వరలక్ష్మీ, ఉమ, ప్రవీణ్, హర్షిత తదితరులు పాల్గొన్నారు.



# ఇంకుడు గుంతలు గురించి గ్రామ సభలో చర్చించిన సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

సోమవారం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామపంచాయతీ పరిధిలో ఇళ్లలోని వాడుకున్న నీరు ఇంకిపోవడానికి ఇంకుడు గుంతలు తీపేయడం గురించి మరియు రోడ్ ప్రక్కనగల కాలువలకు ఇంకుడు గుంత, పంట చేల్లో ఇంకుడు గుంత, బోరు బావుల వద్ద ఇంకుడు గుంత, రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పి అనురాధ, గ్రామ ఉపసర్పంచ్,ఏఈఓ దీపక్ రెడ్డి , వార్డు మెంబర్స్, అంగన్వాడీ టీచర్స్, రైతులు, యువకులు,మహిళలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, ఖమ్మం వారు నిర్వహించిన తనిఖీలలో మణుగూరులో ద్విచక్ర వాహనంలో (04.760) కేజీల గంజాయి పట్టివేత

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 27, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం: ది.27-07-2026 తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమి రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ =. కిషన్ గార్ల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ. సి హెచ్.శ్రీ హరి రావు మరియు సిబ్బంది కలిసి అశ్వపురం (మ), గొల్లగూడెం (వి) వద్ద గల సీతారామ కెనాల్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వచ్చుచున్న వాహనాలను ఆపి తనిఖీ చేయగా వాహనం హీరో గ్లామర్ (ఝా 24ాూ 6802)ని ఆపి తనిఖీ చేయగా దానిలో 04.760 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయిని ూ1) జాల సందీప్, ా/శీ. లక్ష్మయ్య, =/శీ. హనుమాన్ నగర్, నల్గొండ జిల్లా మరియు ఒక మైనర్, కలిమెల నుండి హైద్రాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. ఇట్టి వాహనంలో లభ్యమైన మొత్తం 04.760 కేజీల ఎండు గంజాయిని, ద్విచక్ర వాహనమును మరియు సెల్ ఫోనును (వీటి మొత్తం విలువ రూ. 2,96,000) లను తదుపరి విచారణ నిమిత్తం మణుగూరు ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించడమైనది..ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్ కానిస్టేబుల్స్ వీరబాబు, ప్రసన్నకుమార్, తిరుపతి, ఉపేందర్ లు పాల్గొన్నారు. --నోట్: ఏదైనా గంజాయి మరియు మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ గారు తెలియజేశారు.



# బీసీ హాస్టల్ భద్రతకు రూ.15 లక్షలతో ప్రహరీ గోడ

## - అశ్వాపురం బీసీ హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 27, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం గ్రామంలోని బీసీ హాస్టల్‌లో రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులకు సురక్షితమైన, మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. హాస్టళ్లలో అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే హాస్టల్ భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అశ్వాపురం మండలానికి చెందిన ఆశా వర్కర్లు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వివరించి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, హాస్టల్ సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సీఆర్‌పీఎఫ్ సిబ్బంది అందరికీ వారి స్థాపన దినోత్సవ శుభాకాంక్షలు

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 27, పినపాక ప్రతినిధి.**

సీఆర్‌పీఎఫ్ తమ అచంచలమైన ధైర్యం మరియు విధి పట్ల నిబద్ధతతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అంతర్గత భద్రతను కాపాడటం నుండి సవాలుగా ఉన్న పరిస్థితుల్లో పౌరులకు సేవ చేయడం వరకు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఎల్లప్పుడూ దేశాన్ని మొదటి స్థానంలో ఉంచారు. మావోయిజం అనే ముప్పును నిర్మూలించడంలో వారి కృషి ముఖ్యంగా గమనార్హం. ఇది చాలా మంది ప్రజల జీవితాల్లో శాంతి మరియు పురోగతికి దోహదపడింది. క్రౌన్ రిప్రజెంటేటివ్ పోలీస్‌గా 1939 జూలై 27న ఇది ఏర్పాటైంది. స్వాతంత్ర్యం తరువాత 1949లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (జ్ూాఖీ) గా పేరు మార్చారు. ప్రాముఖ్యత: దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, ఉగ్రవాద నిరోధక చర్యలు మరియు ఎన్నికల నిర్వహణలో ఈ దళం కీలక పాత్ర పోషిస్తుంది



# అంబేద్కర్ అభయహస్తం పేరుతో దళితులను మోసం చేసిన రేవంత్ ప్రభుత్వం

## - చల్ల రాజేష్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 27, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని తెలంగాణ భవన్ కార్యాలయంలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చల్ల రాజేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ఎన్నికల సమయంలో దళితులకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వీటి ప్రస్తావన లేకపోవడం చాలా విచారకరం అని తెలియజేశారు. నియోజకవర్గంలోని సుమారు 10 వేల 300 కుటుంబాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ దళితులను చిన్నచూపు చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో అలువుగాని హామీలు ఇచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చక సమయం గడుపుతూ వస్తుంది. గత టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ గారి ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు ఒక సంతోషాలతో జీవిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ వర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు. రైతులకు రైతుబంధు, మహిళలకు 2500, వృద్ధాప్య పెన్షన్లు 4000, వికలాంగులకు 6000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4000,సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు స్కూటీలు,కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ 1లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, రైతులకు, కౌలుదారులకు, వ్యవసాయ కూలీలకు, ప్రతి ఒక్క వర్గానికి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తారని రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ గారి నాయకత్వంలో ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడం తధ్యమని చెప్పారు. కార్యక్రమంలో... బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,యువజన కమిటీ నాయకులు నజీర్ సోను, శెట్టిపల్లి శేఖర్,మురికిపూడి అశోక్, పవన్ పాల్గొన్నారు.



# బైక్ మెకానిక్ షాపును ఓపెనింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ

**నాగర్ కర్నూల్, జులై 27 నేషనలిస్ట్ వాయిస్**

పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన చెన్న శివ తండ్రి కైలాబ్ కుమారుడు మరికల్ గ్రామంలో ఆలేరు రోడ్డు లో కొత్తగా నిర్మించబడిన టు వీలర్ బైక్ మెకానిక్ ను మరికల్ గ్రామంలోలి వారి ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడ. జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ మరికల్ గ్రామ సర్పంచ్ కాకం రమేష్ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొల్లె ఈశ్వర్ , వార్డు మెంబర్లు సలీం కావలి శివుడు, దాసరి శివ, ఏడుపుల రంగస్వామి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆజం, ఆర్.ఎం.పి డాక్టర్ నిరంజన్, కాకం అశోక్, కాకం శ్రీరాములు, పుట్ట లింగస్వామి, అశు, రాచూరి రాజు, పల్లపు లింగస్వామి, మద్దిశ్రీనివాసులు, కుమ్మరి పక్కీర, పుట్ట వెంకటయ్య, కాకం శివశంకర్, నక్క నాగరాజు, ఎర్రమణి కురుమయ్య, చెన్న కృష్ణ, పుట్ట బంగారయ్య పుట్ట రాముడు మరియు గ్రామ వాహనాదారులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది



# ఓటర్ మ్యాపింగ్ స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం!

## - అధికారులు, బీఎల్‌ఓలు, సమన్వయ లక్ష్యంతో పూర్తి చేయాలి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్, జూలై-27 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నెల ఇరవై ఎనిమిది నుంచి ఆగస్టు ఒకటి వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో 'సర్' కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు మున్సిపల్ పరిధిలో ఎనభై శాతానికి పైగా ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు, బీఎల్‌ఓలు, సిబ్బంది, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ మ్యాపింగ్‌ను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కౌన్సిలర్లు, బీఎల్‌ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# పకృతి తల్లి ఒడిలో మణుగూరు

-రథం గుట్టపై ఆకాశ గంగను తలపించే జలదృశ్యం

(నేషనలిస్ట్ వాయిస్) జులై 27, పినపాక ప్రతినిధి.



భద్రాద్రి కొత్తగూడెం:వర్షం పడిందంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పకృతి అందాలకు నిలయంగా మారుతుంది. ముఖ్యంగా మణుగూరు రథం గుట్ట పై నుంచి జారుతున్న జలదృశ్యం చూపరుల మనసులను దోచుకుంటోంది.కొండ కోనల నడుమ సెలయేరులా పారే ఈ జలపాతం ఏకంగా ఆకాశ గంగను తలపిస్తోంది. కారుతున్న నీటి సవ్వడి, చుట్టూ ఆకుపచ్చని అడవులు ఈ దృశ్యం చూడటానికి రెండు కళ్లు చాలవు. వర్షాకాలంలో మాత్రమే కనిపించే ఈ అరుదైన అందం మరో ఊటీ మరో బృందావనం లా మైమరిపిస్తోంది.

### దశాబ్దాలుగా కొనసాగుతున్న విహారయాత్రలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి, ఏటూరు నాగారం వరకు వేలాది మంది పకృతి ప్రేమికులు రథం గుట్ట జలదృశ్యాలను చూసేందుకు ప్రతి ఏటా విహారయాత్రగా వస్తున్నారు. అడవి తల్లి బిడ్డల అమాయకపు ఆనందం, పకృతి ఒడిలోని ప్రశాంత పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి.

### సింగరేణి తల్లి ఒడిలో నల్ల బంగారం

మణుగూరు అంటే కేవలం పకృతి అందాలే కాదు.. సింగరేణి తల్లి ఒడిలో వెలసిన పారిశ్రామిక పట్టణం. వందలాది అడుగుల లోతుల్లోని నల్ల బంగారం దేశాభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఐదు దశాబ్దాలకు పైగా మనుగడ సాగిస్తున్న మణుగూరు సింగరేణి, నేడు దేశ విదేశాల్లో సిరులవేణి గా పేరు తెచ్చుకుంది. మరో ఐదు దశాబ్దాల పాటు నల్ల బంగారాన్ని అందించేందుకు సింగరేణి సిద్ధంగా ఉంది.పకృతి అందాలు, పరిశ్రమలతో కలిసిన మణుగూరు భవిష్యత్తుకు మరో పునాదిగా, పోటీ తత్వంతో ముందుకు సాగుతోంది.

# బీబీనగర్‌లో వృద్ధ దంపతులను మోసం చేసి బంగారు మంగళసూత్రం అపహరించిన ఇద్దరు నిందితుల అరెస్ట్ చోరీ సొత్తు స్వాధీనం

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు,భువనగిరి డివిజన్ డీఎస్పీ బి. రవీందర్ పర్యవేక్షణలో బీబీనగర్ పోలీసులు చైన్ స్నాచింగ్ కేసును విజయవంతంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.

నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 27

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పోలీస్ స్టేషన్ క్రైం నెం. 241/2026, సెక్షన్ 304(2) బీఎన్ఎస్ కేసు వివరాల ప్రకారం, 2026 జూలై 12న బీబీనగర్‌కు చెందిన కుక్కదువు అందాలు (65) తన భర్తతో కలిసి ఇంటి వద్ద ఉండగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు తమను ప్రభుత్వ ప్రతినిధులుగా పరిచయం చేసుకుని, "ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం పథకానికి సంబంధించిన ఫోటోను అప్లోడ్ చేయాల్సి ఉంది" అంటూ నమ్మించారు. ఫోటో తీసేందుకు మెడలో ఉన్న బంగారు మంగళసూత్రాన్ని తొలగించాలని చెప్పడంతో బాధితురాలు దానిని తీసి తన భర్తకు ఇచ్చింది. అదే సమయంలో నిందితులు బాధితురాలిని తోసివేసి, ఆమె భర్త చేతిలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించి ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన బీబీనగర్ పోలీసులు,విశ్వసనీయ సమాచారం మేరకు 2026 జూలై 26న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు.

### అరెస్టైన నిందితులు:

1. సింహాద్రి గంగాధరప్ప (22),ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,సత్యసాయి జిల్లా. 2. జంగాల శివరాజ్ (38),కర్ణాటక రాష్ట్రం, చిక్కబళ్లాపూర్ జిల్లా.నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నవి 30 గ్రాముల బంగారు మంగళసూత్రం ఎన్ఎస్200 పల్సర్ మోటార్ సైకిల్ ఐఫోన్ మొబైల్ ఫోన్

### నిందితుల మోసం చేసే విధానం:

నిందితులు ప్రధానంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని,ప్రభుత్వ ఉచిత బియ్యం,పెన్షన్,కేవైసీ లేదా ఇతర సంక్షేమ పథకాల పేరుతో నమ్మకం కల్పించి, ఫోటో తీసేందుకు బంగారు గొలుసు లేదా మంగళసూత్రం తీసేయాలని చెప్పి, ఆభరణాలను అపహరించి పరారయ్యేవారని దర్యాప్తులో వెల్లడైంది. అలాగే,నిందితులపై ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి, పెనుకొండ,గోరంట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఆస్తి నేరాలకు సంబంధించిన కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు.ఈ కేసును ఛేదించడంలో బీబీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్



ఎం.ప్రభాకర్ రెడ్డి,ఎస్ఐ ఎన్.రమేష్,హెడ్ కానిస్టేబుల్ బి. అంజయ్య,పోలీస్ కానిస్టేబుళ్లు పి.శ్రీనివాస్, జి. జనార్ధన్,అలాగే భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కొండారెడ్డి, రమేష్ విశేష కృషి చేశారు.

### ప్రజలకు సూచనలు:

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.ప్రభుత్వ పథకాల పేరుతో ఇంటికి వచ్చే గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దు. బంగారు ఆభరణాలను ఎవరికీ అప్పగించవద్దు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్100,కు సమాచారం అందించాలని సూచించారు.

# ఇన్స్పెక్టర్ను సన్మానించిన శంషాబాద్ మండల్ కాంగ్రేస్ పార్టీ ప్రెసిడెంట్ చిలకమర్రి మహేందర్ ముదిరాజ్

శంషాబాద్. జూలై 27 . నేషనలిస్ట్ వాయిస్ .

శంషాబాద్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సురేందర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు సర్పంచులు కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచం అందజేశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు ఇలాంటి విగాతం కలుగకుండా, గంజాయి, హుక్కా తదితర సంఘావిద్రోహులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నేర నియంత్రణలో మా అందరి సహకారం పూర్తిగా ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమం లో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కోడి గంటి చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసి ఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్ , శంషాబాద్ మండల సర్పంచిల ఫోరమ్ అధ్యక్షులు పాలమాకుల్ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, సర్పంచులు ఎలుగని ప్రభాకర్ గౌడ్, బాలు ముదిరాజ్, రవి నాయక్ ,బిక్షపతి రెడ్డి, రవీందర్నాయక్, లక్ష్మి లింగం, మౌనిక ఆంజనేయులు, మూడవత్ బిక్యనాయక్,, పొగాకు రాంగోపాల్, దేవేందర్ నాయక్ ,నర్సింహా, సరంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు దండు ఇస్తారి, చిన్నగోల్కొండ సొసైటీ చైర్మన్ దవణాకర్ గౌడ్, నర్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, మైలారం బిక్షపతి, దేవరకొండ రమేష్ యాదవ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇంద్రారెడ్డి, దేవేందర్, పవన్ కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# రాంపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మంచిర్యాల జిల్లా ప్రతినిధి 27 జూలై (నేషనలిస్ట్ వాయిస్ )

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అజ్మీర నందునాయక్ ఆధ్వర్యంలో రాంపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నందునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో ఇంకా బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అనిఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు పార్టీ బలోపేతం చేయాలి అని సూచించారు.గౌరవ అధ్యక్షులుగా అలుగునూరి పద్మ రావు, అధ్యక్షులుగా పల్లె రాజయ్య, ఉపాధ్యక్షులుగా 1.పాలగాని శ్రీనివాస్2.మోహన్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా సందినేని శ్రీనివాస్ కార్యదర్శుల1.ఒరగంటి దూబ్బయ్య,2.కుడిది రవి, కోశాధికారిగా సందినేని నర్సయ్య లను ఎన్నుకున్నారు. అదేవిధంగా అధికార ప్రతినిధులుగా 1.మామిడి రమేష్,2.పురంశెట్టి రవి, ప్రచార కార్యదర్శి ఎమూల లచ్చయ్య, ఎగ్జిక్యూటావ్ మెంబెర్స్ గా చెన్నాడి రమేష్ రావునూతి రామయ్య,కల్లెడ నర్సయ్య, సంద సుదర్శన్ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అజ్మీరా నందునాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ,ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం,పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, మంచిర్యాల డీసీసీ ప్రధాన కార్యదర్శి ముజాఫర్ అలీ ఖాన్ , మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర



# పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం

వి ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

150 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

చదువుతోనే ఉన్నత గుర్తింపు: పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారం రెడ్డి

పెన్ పహాడ్ , జూలై 27 నేషనలిస్ట్ వాయిస్:

మండల పరిధిలోని చీదెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారం రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం రోజున వి ఎస్ ఆర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న దాదాపు 150 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పెన్నులు, పాఠ్య పుస్తకాలు, మరియు రైటింగ్ ప్యాడ్లను అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులంతా క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ చదువుపైనే శ్రద్ధ పెట్టాలని, సమాజంలో గొప్ప పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. వి ఎస్ ఆర్ యువసేన సభ్యులు తన జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థుల చదువుకు ఉపయోగపడేలా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం తనకు ఎంతో తృప్తిని ఇచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తమకు అవసరమైన విద్యా సామాగ్రిని అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు చైర్మన్‌కు, వి ఎస్ ఆర్ యువసేన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విద్యా సామాగ్రి పంపిణీ సేవా కార్యక్రమంలో వి ఎస్ ఆర్ యువసేన సభ్యులు, స్థానిక ప్రముఖులు వెంకన్న, కాకునూరి నాగరాజుగౌడ్, మురళి, బాల జగన్, ములుగులేటి వెంకటేష్, యశ్వంత్, జానీ తదితర గ్రామములోని ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. వీరంతా చైర్మన్ సీతారం రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




# బీసీ ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పల్లె మహేష్ గౌడ్

విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడి

కరీంనగర్/హుజురాబాద్ జులై 27 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి



బీసీ ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన పల్లె మహేష్ గౌడ్ నియమితులయ్యారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం, బీసీ విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధితో పాటు క్షేత్రస్థాయిలో సంస్థ బలోపేతానికి మహేష్ గౌడ్ విశేషంగా కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షుడిగా ఎంపికైన అనంతరం పల్లె మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన జక్కని సంజయ్ కుమార్, పంజాల రేవంత్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ, బీసీ ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్ట్రాంగ్ మెన్ టైటిల్ ను సొంతం చేసుకున్న మోడెమ్ వంశి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27.




హైదరాబాదులో 25, 26 తారీకులలో యాదవ్ జిమ్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున మోడెమ్ వంశి స్ట్రాంగ్ మెంట్ టైటిల్ సొంతం చేసుకోవడం జరిగింది. కాంపిటేషన్ నిర్వహించిన నిర్వాహకులు స్ట్రాంగ్ మెన్ టైటిల్ కు లక్ష రూపాయలు బహుమతిని అందజేయడం జరిగింది. అంతేకాకుండా వారి విభాగంలో మొదటి బహుమతిని సాధించినందుకు గాను మరో 25 వేల రూపాయలు నగదు రూపంలో ఇవ్వడం జరిగింది. వచ్చే నెల ఆగస్టులో జరిగే సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారున్ని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి మల్లేష్ మరియు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి , జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ , భవాని శంకర్, ట్రెజరర్ మహంతి వెంకటకృష్ణాజి మరియు పట్టణ ప్రముఖులు పలువురు రాజకీయ నాయకులు పలు క్రీడా సంఘాల నాయకులు అందరూ అభినందించడం జరిగింది.

# జన్నారంలో ఘనంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుని బర్తడే వేడుకలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి 27 జూలై (నేషనలిస్ట్ వాయిస్ )



మంచిర్యాల జిల్లా పరిధిలోగల జన్నారం మండలం భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు అయిన గుర్రం రాజారాంరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం జన్నారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శాలువా కప్పి సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజారాంరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు,,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిపల్లి నక్కర్త గ్రామంలో జల సిరి ఫామ్ పాండ్స్, పంట కుంటలపై గ్రామసభ మొక్కల నాటడం కార్యక్రమం

- గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో

యాచారం, 27 జులై నేషనలిస్ట్ వాయిస్



రంగారెడ్డి జిల్లా, యాచారం మండల కేంద్రంలోని మేడిపల్లి నక్కర్త గ్రామపంచాయతీ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో. సోమవారం గ్రామంలోని రైతువేదిక నందు జల సిరి ఫామ్ పాండ్స్ పంట కుంటల నిర్మాణంపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ సంపత్ మాట్లాడుతూ, రైతులకు నీటి వసతి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల సిరి పథకం ద్వారా ఫామ్ పాండ్స్, పంట కుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు పంట దిగుబడులు కూడా అధికంగా ఉంటాయని తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామసభ అనంతరం గ్రామంలో పచ్చదనం పెంచేందుకు మొక్కల నాటడం కార్యక్రమం చేపట్టారు. పంచాయతీ సభ్యులు, రైతులు, అధికారులు కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ.రాధ రాణి, కో–ఆపరేటివ్ డైరెక్టర్ మొక్కపల్లి సరూప, పంచాయతీ సెక్రెటరీ శ్రీలత, గ్రామ వార్డు సభ్యులు. ఆడాల శ్రీకాంత్, ఎరుకల జ్యోతి, అండెకార్ అనిల్, బూరే కలమ్మ, ఆలంపల్లి మహేష్, వంగూరి మనోహర, కలకొండ పద్మ, ముచ్చర్ల సంపత్, వంగూరు జంగయ్య, నల్లుల్ల చంద్రయ్య, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకున్నారు.

# ఆర్టీసీ ఈడీల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలి

- ఆర్టీసీ ఖమ్మం డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

- 2019 సమ్మె కేసులు ఎత్తివేయండి,ఉద్యోగ భద్రత కమిటీని వెంటనే నియమించండి

సమస్యలు పరిష్కరించండి,పని భారం తగ్గించండి

- రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి,పిట్టల సుధాకర్ డిమాండ్

డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో ఎండ్ రీజన్ కమిటీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27**

ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని, పెంచిన అలవెన్సులను అమలు చేయాలని,పని భారం తగ్గించాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,రాష్ట్ర కార్యదర్శి పిట్టల సుధాకర్ లు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఖమ్మం డిపో వద్ద ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించి అంశాలను వెంటనే అమలు చేయాలని పనిభారం.తగ్గించాలని,రిటైర్డ్ ఉద్యోగుల బకాయలు వెంటనే చెల్లించాలని,కార్మిక ఐక్యత వర్ధిల్లాలని కార్మికులు నినదించారు.ధర్నా ను ఉద్దేశించి లింగమూర్తి,సుధాకర్ లు మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించిన అంశాలను అమలు చేయకపోవడం వలన కేవలం అలవెన్సుల రూపంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నెలకు సుమారు మూడు కోట్ల రూపాయలు కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల సత్వరమే యాజమాన్యం అంగీకరించిన అంశాల అమలుకు సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కమిటీతో జరిగిన చర్చల ప్రొసీడింగ్స్ కాపీని వెంటనే కార్మిక సంఘాలకు అందించాలని,2026 మే 21న జరిగిన చర్చలలో అంగీకరించినట్లు 80% పెంచిన అలవెన్సులను జులై నెల జీతం నుండి అమలు జరిగేలా చూడాలని.బ్రెడ్ విన్నర్ స్కీంలో పర్మినెంటు విధానంలో రిక్రూట్ చేస్తామని,ఇప్పుడు పని చేస్తున్న వారినందరిని రెగ్యులర్ చేస్తామని అంగీకరించిన దానిని అమలు చేయాలని.ఆర్టీసి యాజమాన్యం నిర్వహించిన పరీక్షలో పాసైన. కండక్టర్లు,డ్రైవర్లు,మెకానికులను జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని.ఉద్యోగ భద్రత కమిటీని వెంటనే నియమించాలని.ఉద్యోగ భద్రతపై అన్ని యూనియన్ల అభిప్రాయాలను తీసుకొని ప్రపోజల్స్ ను తయారు చేసి కార్మిక సంఘాలకు ఇవ్వాలని.రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని. ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) హయ్యర్ పెన్షన్ అమలులో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని.ఈ సమస్యపై కో-ఆర్డినేటర్స్ ను పెడతామన్న దానిని అమలు చేయాలని.2019 సమ్మెలో పెట్టిన పోలీసు కేసులు ఎత్తివేయాలని.పని పరిస్థితుల మెరుగుదల కోసం డిపో స్థాయిలోను,రీజియన్ స్థాయిలోను కార్మిక సంఘాలతో చర్చించి,పని భారాలు తగ్గించే చర్యలు తీసుకుంటామని అంగీకరించిన దానిని వెంటనే అమలు చేయాలని.మహిళా కార్మికుల ప్రత్యేక సమస్యలు పరిష్కరించాలని.ప్రమోషన్స్ అన్ని రీజియన్లలో సక్రమంగా అమలు జరిగలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల హామీల అమల్లో భాగంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం సంతోషకరమని వెంటనే కార్మికులతో చేసిన చర్చలు అంగీకరించి అంశాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికులు చాలా కాలం నుండి ఇబ్బందుల్లో ఉన్నారని అందువల్ల సమస్యలు పరిష్కరించడం ద్వారా ఆర్టీసీలో ప్రశాంతత నెలకొల్పాలని ఆయన కోరారు.డిపో మేనేజర్ కు విజ్ఞాపన పత్రం అందజేత డిపో వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం డిపో





కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజినల్ కమిటీ ఉపాధ్యక్షులు వి. రమేష్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,రీజియన్ మహిళా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ డి.సరిత,డిపో కమిటీ ఉపాధ్యక్షులు జి.బాబు,ప్రచార కార్యదర్శి చెరుకూరి రామకృష్ణ (ఆర్కే నాయుడు) కోశాధికారి గడ్డం అయోధ్య నాయకులు కత్తి కాంతారావు,కీసర అశోక్ రెడ్డి యాదగిరి రావు,కోటి, జ్యోతి,విజయలక్ష్మి, సీతమ్మ,మాధవి,శిరీష రాణి, సునీత,సిరిపురం సీతారామయ్య, ఎ.శ్రీనివాస్ ఎన్విచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు, రంగా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య తండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

- విద్యే విజయానికి పునాది ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలి : సర్పంచ్ బానోతు రాఘవేంద్ర

**వరంగల్ జిల్లా జులై 27,నేషనలిస్ట్ వాయిస్.ప్రదినిధి**

గీసుగొండ మండలం సూర్య తండా,గ్రామం లో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, సూర్య తండాలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను సూర్య తండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్య ఎంతో విలువైనదని, ప్రతి విద్యార్థి విద్యను ఆయుధంగా మలుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. జీవితంలో విజయాన్ని సాధించాలంటే విద్యే ప్రధాన ఆధారమని, అందువల్ల ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.దాదాపు 20 సంవత్సరాల తర్వాత సూర్య తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం కావడం గ్రామానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన బోధన అందిస్తూ, ఉత్తమ విద్యా ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## జిల్లాలో పోడు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం - డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 27 జూలై (నేషనలిస్ట్ వాయిస్ )**



అటవీ శాఖఅధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి, పోడు రైతుల సాగుకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.కెరమెరి మండలం సుర్ధాపూర్ గ్రామంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆత్రం సుగుణక్క సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పోడు భూముల్లోకి అటవీ అధికారులు వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఇప్పటికే పోడు భూముల్లో విత్తనాలు వేశామని, ఇప్పుడు ఎరువులు వేయడానికి భూముల్లోకి వెళ్తే అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా భూముల చుట్టూ కందకాలు తవ్వడం వల్ల సాగు పనులు పూర్తిగా నిలిచిపోయాయని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. రైతుల సమస్యలను విన్న సుగుణక్క మాట్లాడుతూ, జిల్లాలో పోడు భూములు సాగు చేస్తున్న రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూముల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. సుర్ధాపూర్ గ్రామ పోడు రైతుల సమస్యను రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాయిత్ ఖాన్, బోలపటార్ సర్పంచ్ రాథోడ్ మారుతీ, అయూబ్, మహమ్మద్, ఉప్పుల శ్రీనివాస్, గూర్నాలే శంకర్, దొడ్డాజీ, పాలకుర్తి శ్రీనివాస్, శైలని జిలాని, మహబూబ్, శంకర్, నాన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి ఇందిరా ఫెల్లోషిప్ మహిళలు సమన్వయంతో పనిచేయాలి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 27 జూలై**

**( నేషనలిస్ట్ వాయిస్ )**



జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఇందిరా ఫెల్లోషిప్ మహిళలతో ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో పేరు నమోదయ్యేలా ఇందిరా ఫెల్లోషిప్ సభ్యులు పార్టీ శ్రేణులతో కలిసి పనిచేయాలని ఆమె సూచించారు.ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా, ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో జరుగుతున్న ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే జిల్లా కాంగ్రెస్ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఇందిరా ఫెల్లోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవా ఇందిర మాట్లాడుతూ, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సూచనల మేరకు జిల్లావ్యాప్తంగా ఇందిరా ఫెల్లోషిప్ మహిళలు ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఇందిరా ఫెల్లోషిప్ సభ్యులు గేడం పార్వతి,మక్కబాయి, చంద్రకళ బాయి,సీత బాయి,ముక్తా బాయి, విజయలక్ష్మి,రేణుక బాయి, మీరబాయి,జిజ బాయి,మంజుల బాయి, కల్పనా,పూల బాయి,అనిత బాయి,గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పర్యటనకు వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఘన స్వాగతం

కొండారెడ్డిపల్లి గేటు వద్ద కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆత్మీయ ఆహ్వానం

**నాగర్ కర్నూల్, జులై 27 నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొనడంతో పాటు శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకునేందుకు పర్యటిస్తున్న రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్కు సోమవారం సాయంత్రం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గేటు వద్ద ఘన స్వాగతం ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి జిల్లాలోకి చేరుకున్న సందర్భంగా నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్రమంత్రికి స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పుష్పగుచ్ఛం అందజేసి మంత్రిని సాదరంగా ఆహ్వానించగా, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూల బొకేను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, అచ్చంపేట నియోజకవర్గంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సంక్షిప్తంగా చర్చించారు. అనంతరం మంత్రి తన అధికారిక పర్యటనను కొనసాగిస్తూ అచ్చంపేట నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా వర్ణయాగం

హుండీ ఆదాయం రూ.3.79 లక్షలు..

భక్తుల సమక్షంలో పారదర్శకంగా లెక్కింపు

**వరంగల్ జిల్లా జులై27,నేషనలిస్ట్ వాయిస్,ప్రతినిధి.**

గీసుకొండ మండలంలోని శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం వర్ణయాగం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి విశేష సేవలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు శ్రీమతి నందనం కవిత, సూర్యతండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర, కొమ్మాల గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమునాప్రవీణ్ దంపతులు, గ్రామ పెద్దలు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, శ్రీవల్లి సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం దేవస్థాన హుండీని భక్తుల సమక్షంలో తెరిచి, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు శ్రీమతి నందనం కవిత పర్యవేక్షణలో పారదర్శకంగా లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీ ద్వారా మొత్తం రూ.3,79,513 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో సూర్యతండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర, శ్రీవల్లి సేవా సమితి సభ్యులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి.

-మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గ లక్ష్మీనారాయణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 27 జులై (నేషనలిస్ట్ వాయిస్ )**



రైతులు ఆడతాడు పంటల వైపు మొగ్గు చూపాలని జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గమ్మ లక్ష్మీనారాయణ సూచించారు. సోమవారంజన్నారం మండలం పోనకల్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందు నాయక్ లు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం ఆరుతడి పంటల విత్తనాలైన కందులు,పెసర్లు పోనకల్ రైతు వేదిక యందు అందుబాటులో ఉంచడం జరిగిందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం ఎల్నినో వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వరి కి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, వరి వేసుకోవడం వల్ల పంట చివరి దశలో నీరు సరిపోక పంట నష్టపోయే ప్రమాదం ఉందని సూచించారు ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు కంది,పెసర,జొన్న,మినుములు లాంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో గుర్రం మోహన్ రెడ్డి,మంద రాజేశ్,మచ్చ శంకరయ్య తదితర గ్రామాల రైతులు, మండల వ్యవసాయ అధికారి ఎస్ వీరన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు సయ్యద్ అక్రముల్ల, కే లవన్,బదావత్ అఖిల్, కె దివ్య, కృషి సఖీలు రజిత, అంజలి పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు న్యాయ హక్కులపై అవగాహన

నాల్సా సంవాద్ కార్యక్రమంలో భాగంగా లోతువాగులో సదస్సు.సంక్షేమ పథకాలు, భూ హక్కులు, ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కల్పించిన పీఎల్‌వీ ముత్తవరపు జానకిరామ్

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఆదేశాల మేరకు నాల్సా సంవాద్ కార్యక్రమంలో భాగంగా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27.**

లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామపంచాయతీ పరిధిలోని పడిగ గుంపు రైతులకు జిల్లా పారా లీగల్ వాలంటీర్ (పీఎల్‌వీ) ముత్తవరపు జానకిరామ్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు తమకు చట్టాలు కల్పించిన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వెనుకబడిన వర్గాలకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.గిరిజన రైతులకు భూ హక్కులు, ఆర్ఓఎఫ్ఆర్ ( ఆర్ ఓ ఎఫ్ ఆర్ ), ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, పోడు భూముల సమస్యలు, ఉపాధి హామీ పథకం, రైతు బీమా, పంట నష్టం బీమా రైతు భరోసా, రైతు బంధు, కనీస వేతనాల చట్టం, ఉచిత విద్యుత్ సదుపాయం, ప్రభుత్వం గుర్తించిన విత్తనాల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు.న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి. సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కులను పరిరక్షించడమే నాల్సా సంవాద్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం" అని పేర్కొంటూ ప్రజల్లో న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు పడిగ రామారావు, పడిగ శంకరమ్మ, తాటి శ్యామల, కుంజ రాధ, మెట్ల సంధ్యారాణి, మెట్ల ఆదిలక్ష్మి, మెట్ల మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వంగూరులో మూడు రోజుల విత్తన మేళా ప్రారంభం

వ్యవసాయ శాస్త్రవేత్తలు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధ్యం,

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి,

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

విత్తనాల ఎంపికలో రైతులు అవగాహన పెంచుకోవాలి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**నాగర్ కర్నూల్, జులై 27 నేషనలిస్ట్ వాయిస్**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులు, పంటల ఎంపిక, విత్తనాల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన మూడు రోజుల విత్తన మేళా కొనసాగనున్న రైతుల విశేష స్పందన మధ్య ప్రారంభమైంది. ఈ విత్తన మేళాను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కలిసి సందర్శించి మేళాలో కె.వి.కె వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఆయిల్ ఫామ్ గేలలను, వివిధ రకాల విత్తనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మేళాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన సంస్థలు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించిన అధికారులు రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పంటల ధృవీకరించిన విత్తనాల వివరాలు, వాటి నాణ్యత, మొలక శాతం, సాగుకు అనువైన భూములు, దిగుబడి సామర్థ్యం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి వారి సాగు సమస్యలు, విత్తనాల లభ్యత, పంటల ఎంపిక, మార్కెటింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ......, రైతు విజయానికి నాణ్యమైన విత్తనం మొదటి మెట్టని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధృవీకరించిన, ప్రభుత్వం అనుమతించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి సాగు చేపట్టాలని సూచించారు. నకిలీ, నాణ్యత లేని విత్తనాల కొనుగోలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, అందువల్ల గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, విత్తన ప్యాకెట్‌పై ఉన్న లాట్ నంబర్, మొలక శాతం, గడువు తేదీ, ధృవీకరణ వివరాలను పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఏదైనా నాసిరకం లేదా అనుమానాస్పద విత్తనాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలను అనుసరించడం ద్వారా మాత్రమే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రాంతానికి అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని, నేల పరీక్షలు నిర్వహించి వాటి నివేదికల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని, ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వల్ల తక్కువ నీటి తో ఎక్కువ లాభం వచ్చే పంటలపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తారని చెప్పారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న మూడు రోజుల ఆటో నిర్వహించనున్న విత్తన మేళాను ప్రతి రైతు తప్పనిసరిగా సందర్శించి వివిధ రకాల పంట వంగడాలు, వాటి ప్రత్యేకతలు, సాగు సాంకేతికతలు, సమగ్ర పంట యాజమాన్య విధానాలు, కీటకాలు మరియు తెగుళ్ల నివారణ చర్యలపై నిపుణుల సూచనలు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రైతులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి వ్యవసాయాభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ....., రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న విత్తన మేళాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని నిపుణుల సూచనల మేరకు సాగు చేపడితే మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు ఆదాయాన్ని కూడా పెంచుకోవచ్చని సూచించారు. మేళాలో వివిధ పంటలకు సంబంధించిన అధిక దిగుబడినిచ్చే వంగడాలు, విత్తన శుద్ధి విధానాలు, విత్తన నిల్వ పద్ధతులు, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలు, సూక్ష్మ పోషకాల వినియోగం, సమగ్ర సస్యరక్షణ చర్యలు, సహజ వ్యవసాయ విధానాలు, సేంద్రియ సాగు ప్రాముఖ్యత వంటి అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. రైతులు ఆసక్తిగా స్టాళ్లను సందర్శించి పలు సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు తమకు అవసరమైన విత్తనాలను కొనుగోలు చేశారు. నేటి నుంచి ఈ నెల 29వ తేదీ వరకు ఈ మూడు రోజుల విత్తన మేళా ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాల ఎంపిక, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, పంటల ఉత్పాదకత పెంపు, ప్రభుత్వ వ్యవసాయ సేవలపై సమగ్ర సమాచారం అందించడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, శాస్త్రవేత్తలు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, ప్రగతిశీల రైతులు, యువ రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి సాధనలో కార్మికుల సమిష్టి కృషి అభినందనీయం

నిరంతర శ్రమ, అంకితభావంతోనే సంస్థ పురోగతి సాధ్యం

ఏరియా వర్క్‌షాప్ ప్రణాళికాబద్ధమైన పనితీరుకు ప్రత్యక్ష నిదర్శనం

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) షాలెం రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 27.**

కొత్తగూడెం బొగ్గు ఉత్పత్తి సాధనలో కార్మికుల సమిష్టి కృషి అభినందనీయమని, ఉద్యోగుల నిరంతర శ్రమ, అంకితభావంతోనే సింగరేణి సంస్థ పురోగతి సాధ్యమవుతోందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) షాలెం రాజు తెలిపారు. ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందనున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో సోమవారం ఆయనకు అధికారులు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కలిసి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం షాలెం రాజు మాట్లాడుతూ. వర్క్‌షాప్‌లో పనిచేసే టెక్నీషియన్లు, సూపర్‌వైజర్లు, అధికారులు రాత్రింబవళు కష్టించి పనిచేయడం వల్లే కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. అంతకుముందు జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ. రామవరం ప్రాంతానికి చెందిన షాలెం రాజు అండర్ మేనేజర్‌గా ప్రస్థానం ప్రారంభించి, క్రమశిక్షణతో జీఎం స్థాయికి ఎదిగిన తీరు అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలమాలలతో వైభవంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారుల ప్రతినిధులు గోవింద రావు, రామకృష్ణ, క్రిస్టోఫర్, కార్మిక సంఘాల నాయకులు మధు కృష్ణ, సత్తార్ పాషా, గుమ్మడి వీరయ్య, మెంగని రోషన్ తదితరులు పాల్గొన్నారు.



# 14వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

- ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు

**సుల్తానాబాద్, జూలై-27నేషనలిస్ట్ వాయిస్**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పద్నాలుగవ వార్డులో ప్రజల సౌకర్యార్థం నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టగా, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, వార్డులో చాలా కాలంగా విద్యుత్ స్తంభాల కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని సంబంధిత విద్యుత్ శాఖఅధికారులతో సమన్వయం చేసి నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు వల్ల రాత్రి వేళల్లో వీధుల్లో మెరుగైన వెలుతురు అందడంతో పాటు ప్రజల భద్రతకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో, వార్డు ప్రజలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు..

# వంగూరులో ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు స్థల పరిశీలన,

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి తహసీల్దార్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్, జులై 27 నేషనలిస్ట్ వాయిస్**

వంగూరు మండల ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలను ఒకేచోట అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం వంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఖాళీగా ఉన్న సుమారు ఏడున్నర ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత స్థల విస్తీర్ణం, సరిహద్దులు, ప్రభుత్వ భూమి అందుబాటు, భవిష్యత్ విస్తరణకు ఉన్న అవకాశాలు, రాకపోకలకు అనువైన మార్గాలు, మౌలిక వసతుల కల్పనకు ఉన్న సౌకర్యాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ప్రతిపాదిత ప్రాంగణంలో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఒకే చోట ఏర్పాటు చేసే అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన సర్వే నంబర్లు, విస్తీర్ణం, యాజమాన్య హక్కులు, భౌగోళిక పరిస్థితులు, మౌలిక వసతులు, ఇతర సాంకేతిక అంశాలతో కూడిన సమగ్ర నివేదికలను సిద్ధం చేసి వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నివేదికలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పూర్తి వివరాలను పొందుపరచాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల ఏర్పాటు ద్వారా ప్రజలు వివిధ శాఖల కార్యాలయాల కోసం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని, ఒకే ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజల సమయం, సమయం ఆదా కావడంతో పాటు పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...., ప్రజా పరిపాలనను గ్రామీణ ప్రాంతాలకు మరింత చేరువ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంలో భాగంగానే ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అన్ని శాఖల కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగవంతంగా, సులభంగా అందుతాయని అన్నారు. వంగూరు మండలంలో ఇందుకు అనువైన ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండటం సంతోషకరమని, అవసరమైన ప్రతిపాదనలను త్వరితగతిన రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి నిర్మాణ పనులు ప్రారంభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయం పూర్తయితే మండల ప్రజలకు ఆధునిక పరిపాలనా సేవలు మరింత చేరువవుతాయని, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెరిగి ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశముందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తాహసిల్దార్ మోహన్ రెవెన్యూ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ నియోజకవర్గం లో వైద్య ఆరోగ్యం పై దృష్టి సారించండి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ని కోరిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్
- భైంసా ఏరియా ఆసుపత్రి 100 పడకలనుంచి 150 పడకల ఆసుపత్రిగా మార్చాలని విన్నపం
- భైంసా లో 100 పడకల మెటర్నిటి ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్న పటేల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్...**

పెరుగుతున్న జనాభా దృష్ట్యా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భైంసా ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి నుంచి 1 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కోరారు. సోమవారం హైదరాబాదులో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో ఆరోగ్య శాఖ మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అదేవిధంగా బైంసాలో 100 పడకలతో మెటర్నటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. బైంసా ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్లో ఐదు బెడ్స్ నుండి పది బెడ్స్ గా మార్చి మరింత సేవలు అందేటట్లు చూడాలని కోరారు. కుబీర్ మండలంలో ఎక్కువ గ్రామాలు ఉన్నాయని, గిరిజనులు అధికంగా ఉన్నారని, కుబీర్ ఆస్పత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాల్సిందిగా సమీక్షలో సూచించారు. ముధోల్ ఆసుపత్రి భవన నిర్మాణం గత కొన్నాళ్లుగా పెండింగ్ లో ఉందని, భవన నిర్మాణాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తేవాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రి తో పాటు నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న, వైద్యులు, స్టాఫ్ నర్స్ ఇతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రజలకు అత్యవసరంగా సేవలందించేందుకు కుబీర్, బాసర మండలాల్లో అంబులెన్స్ ఇవ్వడంతో పాటు, బైంసాకు మరొకటి అదనంగా అంబులెన్స్ ఇవ్వాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



# కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం,

ఏటీసీ భవనానికి స్థల పరిశీలన మిషన్ భగీరథ పనుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచన

**నాగర్ కర్నూల్, జులై 27 నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్ర ముఖ్యమంత్రి స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సోమవారం గ్రామంలో సందర్శించి, వివిధ శాఖలకు చెందిన నిర్మాణాల్లో ఉన్న పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, ప్రజలకు అందుతున్న సౌకర్యాలను నేరుగా పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముందుగా గ్రామంలో నిర్మించనున్న ఏటీసీ (ఐటిఐ) భవనానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని పరిపాలనా, సాంకేతిక ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మరింత బలోపేతం కావాలంటే నిర్మాణ పనుల్లో జాప్యం చోటుచేసుకోకుండా చూడాలని వారు సూచించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదుల నిర్మాణం, భవనం నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు సురక్షితమైన, ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యా వాతావరణాన్ని అందించేందుకు నాణ్యతా ప్రమాణాలను రాజీపడకుండా పాటించాలని స్పష్టం చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ...., రాష్ట్ర ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఉండాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత, వేగం అనే మూడు అంశాలను అధికారులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనిని అత్యంత బాధ్యతతో పూర్తి చేయాలని సూచించారు. పరిశీలనలో భాగంగా కొండారెడ్డిపల్లి గ్రామ ప్రవేశ ద్వారం వద్ద నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం కారణంగా రోడ్డుపైకి వచ్చిన మిషన్ భగీరథ గేట్‌వాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రస్తుతం ఉన్న నిర్మాణాన్ని తొలగించి వెనుక భాగంలో పునర్నిర్మించాలని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్ సింగ్కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, వంగూరు మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ మెయిన్ వాల్వ్ మార్పు పనులు చేపట్టే సమయంలో ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేసి గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...., ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక వసతిని వేగంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు. ముఖ్యమంత్రి గ్రామంలో దసరా పండుగ రోజు పర్యటించి, నూతనంగా ప్రారంభించిన పనులను ప్రారంభిస్తారని ఆలోగా పనులన్నీ పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఆర్ & బి, విద్యాశాఖతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఇంజినీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656